صاف دل کو کثرت اعجاز کی حاجت نہیں
اک نشاں کافی ہے گر دل میں ہے خوف کردگار

# అల్లాహ్ ప్రమాణము

## (ఖుదా కి ఖసమ్)

### హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ
### మసీహె మౌవూద్, మహ్దీ మాహూద్
### అలైహిస్సలాం రచనముల ద్వారా


**కూర్పు**

బషీరుద్దీన్ అల్లాదీన్ గారు

**అనువాదము**

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్



**ముద్రణాలయము**

ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్

Khuda ki Qasam
Extract From Hadrat Massiah Mooud Alaihissalam

Urdu

Telugu Translation
Hafiz Syed Rasool Niyaz

First Edition : 2016

Copies : 1000

Printed at : Fazl-e-Umar Printing Press Qadian

Published by : Nazarat Nashr-o-Isha'at,
Sadr Anjuman Ahmadiyya Qadian
Dist: Gurdaspur, Punjab, India,143516

ఇతర వివరాలకు సంప్రదించగలరు

www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in
Toll Free No: 1800-3010-2131

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

نحمدہ و نصلی علی رسولہ الکریم وعلی عبدہ المسیح الموعود

# విజ్ఞప్తి

వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా పేరున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన ప్రమాణములను నేను అల్లాహ్ తఆలా కృపానుసారము ఒక చోట సమకూర్చి, ముద్రించుచున్నాను. తద్వారా దైవ భీతి గల ప్రజలు వీటిని చదివి వారి సత్యమును తెలుసుకొందురు. గౌ॥ డా॥ ముహమ్మద్ హుసేన్ సాజిద్, గౌ॥ రాషిద్ ముహమ్మద్ అల్లాదీన్ గార్ల విలువైన సహాయము వలన పుస్తకమును ముద్రించే అనుగ్రహము అల్లాహ్ తఆలా విధేయుడైన నాకు కలిగించుచున్నందున ఎంతో కృతజ్ఞుడను, రుణపడి యున్నాను. అల్లాహ్ వారికి గొప్ప ప్రతి ఫలము నొసంగుగాక! విచారమేమనగా ఈ పుస్తకము ముద్రించక ముందే గౌ॥ డా॥ ముహమ్మద్ హుసేన్ సాజిద్ గారు 25 మే 1988 తేదీన మృతి చెందిరి. اِنَّا لِلّٰهِ وَاِنَّا اِلَيْهِ رَاجِعُوْنَ అల్లాహ్ వారితో క్షమాగుణముతో వ్యవహరించి, వారి స్థాయిని పెంచుగాక! హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సామీప్యములో స్థానము కల్పించుగాక! ఆమీన్. అల్లాహ్ తఆలా వారి సతీమణి సిద్దీఖ బేగం (సేఠ్ హజ్రత్ అలీ ముహమ్మద్ అల్లాదీన్ కూతురు), చిన్న చిన్న పసి పిల్లలకు రక్షకుడు, సహాయకుడిగా యుండుగాక! అందరిని తమ శాంతి, రక్షణలో వుంచుకొనుగాక!

కీ॥. శే॥ డా॥ గారి ప్రగాఢ కోరిక వలన నేనీ పుస్తకమును కీ॥ శే॥ డా॥ ఖలీల్ అహ్మద్ నాసిర్ గారి పేరున అంకితం చేయుచున్నాను.

ఈ విధేయునికి వారితో నా విద్యార్థి దశ నుండి పరిచయము గలదు. వారు ఇస్లాం, అహ్మదియ్య సంస్థ పట్ల అమితాభిమానము కలిగియుండిరి. అల్లాహ్ ఈ ఇరువురితో క్షమాగుణముతో వ్యవహరించి, వారి స్థాయిని పెంచుగాక! (ఆమీన్)

చివరలో నా కొరకు కూడ దుఆ చేయగలరని నేను మనవి చేయదలచితిని. అల్లాహ్ తఆలా ఈ చిరు ప్రయత్నమును ఆమోదించి, జమాఅత్ మరిన్ని సేవలు చేయు అనుగ్రహము అందించుగాక! అంతము శుభమగుగాక! (ఆమీన్)

నేను నాజిర్ దావత్ వ తబ్లీఘ్ ఖాదియాన్ గారికి ఋణపడి యున్నాను, కృతజ్ఞతలు తెలుపుచున్నాను. వారు దీనికి తొలిపలుకులు రచించినారు. ఈ పుస్తకమునకు నామకరణం చేసి, ముద్రించుటకు అనుమతిచ్చిరి.

ఇట్లు
బషీరుద్దీన్ అల్లాదీన్
తబ్లీఘ్, తర్బియత్ కార్యదర్శి
అహ్మదియ్య జమాఅత్ సికింద్రబాద్
30 నవంబర్ 1988

# తొలిపలుకులు

ఈ తుది కాలములో హజ్రత్ ఈసా అలైహిస్సలాం శరీరముతో సహా ఆకాశము నుండి అవతరింతురు, హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం ముహమ్మదీయ సమాజములో అవతరింతురు, వీరిరువురు కలిసి ఇస్లాం ప్రచారము చేయుదురని ముస్లిముల సాధారణ విశ్వాసము. అనగా సాధారణ ముస్లిములు ఈ తుది కాలములో ఇద్దరు ఆధ్యాత్మిక పురుషుల రాకకు నిరీక్షించుచున్నారు. కాని మరియమ్మ కుమారులు హజ్రత్ ఈసా అలైహిస్సలాం رَسُولًا إِلَىٰ بَنِي إِسْرَائِيلَ (ఆలె ఇమ్రాన్: 50) సుమారు రెండు వేల సంవత్సరముల క్రితం ఇతర సందేశహరుల వలె మృతి చెందినారని పవిత్ర ఖుర్ఆన్, ఆరు సరియైన హదీస్ పుస్తకముల హదీసులతో ఋజువగుచున్నది. ఈ మట్టి శరీరముతో వారు ఆకాశమునకు పోలేదు, అక్కడ సజీవముగాను లేరు, ఈ మట్టి శరీరముతో ఈ ప్రపంచములో వారు అవతరించలేరు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హదీసుల ద్వారా ధర్మ నవీకరణ, సమాజ సంస్కరణ కొరకు ముహమ్మదీయ సమాజములో ఒక వ్యక్తి అవతరించునని నిశ్చయముగా స్పష్టమగుచున్నది. వారిని ఇస్లాం ఆచారములో అల్ ఇమాముల్ మహ్దీ అందురు. వారే ఆధ్యాత్మికంగా మరియమ్మ కుమారుడు హజ్రత్ ఈసాను పోల్చియుందురు. ప్రవక్త హదీసులలో ఇట్లు గలదు.

అ. وَلَا الْمَهْدِيُّ إِلَّا عِيسَى ابْنِ مَرْيَم *(1)* (సునన్ ఇబ్నె మాజ కితాబుల్ ఫితన్ బాబ్ షిద్ధతుజ్జమాన్ పుట 458 హదీస్ నం.4039 సంపుటి 3, ఈతిఖాద్ పబ్లిషింగ్ హౌజ్ క్రొత్త ఢిల్లీ, అనువాదకులు వహీదుజ్జమాన్)

ఆ. يُوشِكُ مَنْ عَاشَ مِنْكُمْ أَنْ يَلْقَى عِيسَى ابْنَ مَرْيَمَ إِمَامًا مَهْدِيًّا حَكَمًا وَعَدْلًا (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ కితాబ్ బాఖీ ముస్నదుల్ ముక్సిరీన్,)

---

(1) *ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీసుల సరియైన ఆరు పుస్తకములలో ఒకటి.*

ఇ. كَيْفَ أَنْتُمْ إِذَا نَزَلَ ابْنُ مَرْيَمَ فِيكُمْ وَإِمَامُكُمْ مِنْكُمْ (సహీహుల్ బుఖారి కితాబ్ అహాదీసుల్ అన్బియా బాబ్ నుజూల్ ఈసా ఇబ్నె మర్యమ్)

అనగా మరియమ్మ కుమారుడు ఈసాయే ఇమామ్ మహ్దీ అగుదురు. అధికారి, న్యాయమూర్తులుగా వ్యవహరింతురు. మీ ఇమామ్ మీలో నుండే అనగా ముహమ్మదీయ సమాజములో నుండే అవతరించును.

1. ఈ ప్రవక్త హదీసులతో అవతరించు వ్యక్తి ఒక్కరే అని తెలిసినది. వారు మరియమ్మ కుమారుడు ఈసా రూపంలో ఇమామ్ మహ్దీగా యుందురు. ఇంతకు ముందు తెలిపినట్లు మరియమ్మ కుమారుడు ఈసా ఇస్రాయీల్ సంతతికి ప్రవక్తగా యుండి, మృతి చెందిరి. రెండవ సారి వారు ఈ ప్రపంచములో అవతరించు ప్రశ్న ఉత్పన్నము కానే కాదు.

2. ఒక దైవ ప్రవక్త ప్రకటన సత్యమునకు ఇతర నిదర్శనములు, సాక్ష్యములు యున్నట్లే, మరొక నిదర్శముగా అతడు తన ప్రకటనను పూర్తి నమ్మకము, విశ్వాసముతో దేవున్ని సాక్ష్యముగా ప్రవేశపెట్టును. ఎందుకనగా సత్యులెవరో, అసత్యులెవరో దేవునికి తెలుసు. అసత్యుడు, మోసకారి ఎన్నడు దేవుని సహాయము, ధృవీకరణ పొందలేడు. దైవ వాక్కు قَدْ خَابَ مَنِ افْتَرٰى (తాహా: 62) అనగా 'నింద మోపువాడు నిశ్చయముగా అపజయము పొందును'. ప్రకారము దేవుని సహాయము, ధృవీకరణ పొందడంలో విఫలం, దూరముండడమే కాక وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۝ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۝ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۝ (అల్‌హాఖ్ఖహ్: 45-47) అనగా 'కొన్ని విషయములను అతడు మా వైపు అంటగట్టి యుండినచో మేమతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా అతని ప్రాణ ధమణని కోసి వేయువారము.' ప్రకారము దేవుని శిక్షకు గురగును.

3. ప్రవక్త (స) హదీసులో ఇట్లు గలదు. ఒకసారి ఒక వ్యక్తి మదీనా మునవ్వరహ్ వచ్చి గౌరవనీయ అనుచరుల ఎదుట దేవుని ప్రమాణముతో మీరు మీ ప్రవక్తృత్వ ప్రకటనను తెలుపగలరని అతడనెను. ఆంహ్రజత్

సల్లల్లాహు అలైహి వసల్లం దైవ ప్రమాణముగా తమ ప్రకటనను తెలుపగా అతడు మరేమి మాట్లాడక వారిని విశ్వసించెను. బుఖారి షరీఫ్‌లో గల ఆ హదీసును అనువాదముతో సహా క్రింద చూడగలరు.

عَنْ أَنَسِ بْنَ مَالِكٍ يَقُولُ بَيْنَمَا نَحْنُ جُلُوسٌ مَعَ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فِي الْمَسْجِدِ دَخَلَ رَجُلٌ عَلَى جَمَلٍ فَأَنَاخَهُ فِي الْمَسْجِدِ ثُمَّ عَقَلَهُ ثُمَّ قَالَ لَهُمْ أَيُّكُمْ مُحَمَّدٌ وَالنَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ مُتَّكِئٌ بَيْنَ ظَهْرَانَيْهِمْ فَقُلْنَا هَذَا الرَّجُلُ الْأَبْيَضُ الْمُتَّكِئُ فَقَالَ لَهُ الرَّجُلُ يَا ابْنَ عَبْدِ الْمُطَّلِبِ فَقَالَ لَهُ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَدْ أَجَبْتُكَ فَقَالَ الرَّجُلُ لِلنَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ إِنِّي سَائِلُكَ فَمُشَدِّدٌ عَلَيْكَ فِي الْمَسْأَلَةِ فَلَا تَجِدْ عَلَيَّ فِي نَفْسِكَ فَقَالَ سَلْ عَمَّا بَدَا لَكَ فَقَالَ أَسْأَلُكَ بِرَبِّكَ وَرَبِّ مَنْ قَبْلَكَ آللَّهُ أَرْسَلَكَ إِلَى النَّاسِ كُلِّهِمْ فَقَالَ اللَّهُمَّ نَعَمْ قَالَ أَنْشُدُكَ بِاللَّهِ آللَّهُ أَمَرَكَ أَنْ نُصَلِّيَ الصَّلَوَاتِ الْخَمْسَ فِي الْيَوْمِ وَاللَّيْلَةِ قَالَ اللَّهُمَّ نَعَمْ قَالَ أَنْشُدُكَ بِاللَّهِ آللَّهُ أَمَرَكَ أَنْ نَصُومَ هَذَا الشَّهْرَ مِنْ السَّنَةِ قَالَ اللَّهُمَّ نَعَمْ قَالَ أَنْشُدُكَ بِاللَّهِ آللَّهُ أَمَرَكَ أَنْ تَأْخُذَ هَذِهِ الصَّدَقَةَ مِنْ أَغْنِيَائِنَا فَتَقْسِمَهَا عَلَى فُقَرَائِنَا فَقَالَ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ اللَّهُمَّ نَعَمْ فَقَالَ الرَّجُلُ آمَنْتُ بِمَا جِئْتَ بِهِ وَأَنَا رَسُولُ مَنْ وَرَائِي مِنْ قَوْمِي وَأَنَا ضِمَامُ بْنُ ثَعْلَبَةَ أَخُو بَنِي سَعْدِ بْنِ بَكْرٍ

(సహీ బుఖారి షరీఫ్*(1)* అనువాదము సంపుటి 1 పుట 134,135 ఈతిఖాద్ పబ్లిషింగ్ హౌజ్ క్రొత్త ఢిల్లీ,110002-1990 సం॥)

అనువాదము: "అనస్ బిన్ మాలిక్ (రజి) ఇట్లు తెలుపుచుండగా విన్నాను. మేము మస్జిద్‌లో కూర్చొని యుండగా ఒక వ్యక్తి ఒంటెపై స్వారి అయి వచ్చినాడు. దానిని మస్జిద్ ఆవరణలో కూర్చోబెట్టి దానిని త్రాడుతో కట్టివేసినాడు. అనంతరం మీలో ముహమ్మద్ ఎవరని అడిగెను. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల మధ్య మెత్త వేసుకొని కూర్చొని

(1) *ఆం(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీసుల సరియైన ఆరు పుస్తకములలో మిదటి పుస్తకము.*

యుండిరి. ఈ తెల్ల రంగు గల, మెత్త వేసుకొని ఉపస్థితులైన వారే అని మేము చెప్పినాము. అప్పుడతడు ఓ అబ్దుల్ ముత్తలిబ్ కుమారుడా! అని అనెను. బదులుగా! (అడుగు) నేను సమాధానమిత్తునని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. అతడిట్లనెను. నేను మీతో కొన్ని విషయములు అడగదలచితిని. నేను నా ప్రశ్నలలో కొంత కఠినముగా వ్యవహరింతును. కనుక మీరు నన్ను కోపగించుకోకూడదు. నీకు అర్థమైనది నీవు అడగమని వారనిరి. నేను మీ దేవుని, మీ కంటే పూర్వ ప్రజల దేవుని ప్రమాణము సాక్ష్యముగా (సత్యము చెప్పుము) అడుగుచున్నాను. ప్రజలందరికి తన సందేశమును అందించుటకు అల్లాహ్ మిమ్ములను పంపినాడా? వారిట్లనిరి. (ఇదే విషయము) సరియైనదని అల్లాహ్‌కు తెలుసు. మరల అతడిట్లనెను. నేను మిమ్ములను అల్లాహ్ ప్రమాణముతో అడుగుచున్నాను. ఒక రోజులో ఐదు ప్రార్థనలు చదివే ఆదేశము అల్లాహ్ మీకిచ్చినాడా ? వారిట్లనిరి. (ఇదే విషయము) సరియైనదని అల్లాహ్‌కు తెలుసు. మరల అతడిట్లనెను. నేను మిమ్ములను అల్లాహ్ ప్రమాణముతో అడుగుచున్నాను. ఒక సంవత్సరములో ఈ రమజాన్ ఉపవాసములు పాటించుమని అల్లాహ్ మిమ్ములను ఆజ్ఞాపించినాడా? వారిట్లనిరి. (ఇదే విషయము) సరియైనదని అల్లాహ్‌కు తెలుసు. మరల అతడిట్లనెను. నేను మిమ్ములను అల్లాహ్ ప్రమాణముతో అడుగుచున్నాను. ధనికులతో జకాత్ *(1)* (దానము) తీసుకొని మా లాంటి నిరుపేదలలో పంచిపెట్టమని అల్లాహ్ మిమ్ములను ఆజ్ఞాపించినాడా? వారిట్లనిరి. (ఇదే విషయము) సరియైనదని అల్లాహ్‌కు తెలుసు. బదులుగా అతడిట్లనెను. అల్లాహ్ వైపున మీరు తెచ్చిన ఆజ్ఞలను నేను విశ్వసించుచున్నాను. వెనుక యున్న నా జాతికి నేను ప్రతినిధిని. నా పేరు జమామ్ నేను సాలబ కుమారున్ని. బనీ సాద్ బిన్ బకర్ సోదరులో

(1) *ఇస్లాం ఐదు ప్రాథమిక సూత్రాలలో ఒకటి. అనగా నిర్ణీత శాతము ప్రకారము తన ధనములో నుండి దానము చేయుట.*

ఒకన్ని”.

(పుట 62, 63, 1321, 7, 29 బ.ఖ)

హదీస్‌లో మరో వైపు ప్రవక్త (స) వారి ఈ హెచ్చరిక కూడ గలదు. اَلْيَمِيْنُ الْفَاجِرَةُ تَدَعُ الدِّيَارَ بِلَاقِعَ (ముస్నదుష్షహాబ్ బాబుల్ యమీన్) అసత్య ప్రమాణము ప్రాంతములను వినాశనము చేయును. అనగా అసత్య ప్రమాణము చేయువాడు దైవ శుభమును కోల్పోవడమే కాక అతను శిక్షకు కూడ అర్హుడగును.

4. 14వ హిజ్రి శతాబ్దములో అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాం ఇట్లు ప్రకటించిరి.

అ. “అల్లాహ్ పవిత్ర, పరిశుద్ధ సువార్తవాణితో నేను మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్, బాహ్యాంతర భేదములకు న్యాయనిర్ణేతనని నాకు సమాచారమివ్వబడెను. మసీహ్, మహ్దీ అని నేను నామకరణం చేయబడితిని. ఈ రెండు నామములతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను సత్కరించిరి. అనంతరం దేవుడు తన ప్రత్యక్ష్య సువార్తవాణి తో నాకిదే పేరు ప్రసాదించెను. ఈ కాలపు ప్రస్తుత స్థితి నా పేరు ఇదే యుండాలని ఆశించెను. నా ఈ పేర్లపై ఈ మూడు సాక్ష్యములు గలవు. భూమ్యాకాశానికి యజమాని అయిన నా అల్లాహ్‌ను సాక్ష్యముగా యుంచి నేను అతని వైపుననే అని, అతడు తన సంకేతములతో నా సత్య మునకు సాక్ష్యమిచ్చుచున్నాడని తెలుపుచున్నాను.”

(అర్బయీన్ నం.1 – రూహాని ఖజాయిన్ సంపుటి 17 పుట 345)

ఆ. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన హదీసులలో తెలిపిన మసీహ్ మౌవూద్ మీరేనా ? అటులైనచో అల్లాహ్ తఆలా ప్రమాణముతో దీనికి సమాధానము వ్రాయుమని అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారికి బరేలి నుండి ఒక వ్యక్తి వ్రాసెను. ఇందుకు బదులుగా హుజూర్ అలైహిస్సలాం దైవ ప్రమాణముతో ఇట్లు వ్రాసిరి.

“ఈ క్రింది అంగీకారమును గతములో కూడ నేను ప్రమాణముతో

నా పుస్తకములలో ప్రజలకు తెలిపినాను. ఇప్పుడు కూడ నేను ఈ లేఖలో నా ప్రాణము ఎవరి ఆధీన్యములో గలదో ఆ అల్లాహ్ తఆలా ప్రమాణముతో వ్రాయుచున్నాను. సరియైన హదీసులలో రసూలుల్లాహ్ సలల్లాహు అలైహి వసల్లం తెలిపిన మసీహ్ మౌవూద్‌ను నేనే. అవి సహీ బుఖారి, సహీ ముస్లిం, ఇతర సరియైన పుస్తకములలో ప్రస్తావించబడినవి. وَكَفٰى بِاللّٰهِ شَهِيْدًا”

లేఖకుడు మిర్జా గులాం అహ్మద్ అఫల్లాహు అన్‌హు వఅయ్యిద్

17 ఆగస్టు 1899

(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 218 ముద్రణ ఖాదియాన్ 2010 సం॥)

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ తమ ప్రకటనల గురించి తమ వివిధ పుస్తకములు, రచనలలో అల్లాహ్ ప్రమాణమును ప్రస్తావించినారు. సత్యస్వభావికులు హజ్రత్ మిర్జా గారి ప్రకటనలను సదుద్దేశముతో గ్రహింతురు, ఇంకను వారి సహాయ, సహాకారములో, వారి సంస్థ విజయము, సఫలము కొరకు అందుచున్న దైవ వ్యవహారమును చూచి వారి మసీహియ్యత్, మహ్దివియ్యత్ ప్రకటనను ఆమోదించు అనుగ్రహము ప్రజలకు కలుగును. ధార్మిక సేవ, ఇస్లాం ప్రచారమునకు అవకాశము, అనుగ్రహము పొందుదురనే ఆశయము, భావనతో వాటిని మన గౌరవనీయులైన మిత్రులు బషీర్ అహ్మద్ అల్లాదీన్ గారు అహ్మదియ్యా జమాఅత్ సికింద్రబాద్ తబ్లీఘ్, తర్బియత్ కార్యదర్శి ఈ పుస్తకములో సమకూర్చినారు. అల్లాహ్ వారికి సత్ఫలితములు నొసంగుగాక! గౌ॥ బషీర్ అహ్మద్ అల్లాదీన్ గారి ప్రయత్నమును అల్లాహ్ తఆలా ఆమోదించి, దీని పుణ్య, ఆనందకర ఫలితములను వెల్లడించుగాక!

షరీఫ్ అహ్మద్ అమీనీ

అడీష్నల్ నాజిర్ దావత్ వ తబ్లీఘ్ ఖాదియాన్ *(1)*

---

(1) *అహ్మదియ్యా జమాఅత్ జాతీయ ప్రచార కార్యదర్శి*

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

نحمدہ و نصلی علی رسولہ الکریم          وعلی عبدہ المسیح الموعود

لا الہ الا اللہ محمد رسول اللہ

آزمائش کے لئے کوئی نہ آیا ہر چند          ہر مخالف کو مقابل پر بلایا ہم نے

(దుర్రె సమీన్)

హజ్రత్ ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ ద్వారా ప్రపంచ ఉలమాలు (విద్యావంతులు) ప్రమాణము చేయాలను.

# చ్యాలెంజ్

"ఉలమాలు వివిధ అసమంజస, అవాస్తవమైన విశ్వాసములను అహ్మదియ్య జమాఅత్‌నకు అంటగట్టి ప్రచారము చేయుచు ముస్లిములలో అపోహలు కలిగించుటకు ప్రయత్నించిరి. దీనికి ఒక విస్పష్టమైన పరిష్కారమును సూచించుచు హజ్రత్ ఇమామ్ అహ్మదియ్య జమాఅత్ 6 మార్చి 1987 తేదీ నాటి ఖుత్బా జుమా (ప్రసంగము) లో ఇట్లు తెలిపిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అహ్మదియ్య జమాఅత్‌నకు చేసిన ఉపదేశమేమిటి ? వారి ధర్మమేమిటి ? కలిమా (వాక్యము) ఏమిటి ? వారి స్వంత వాక్యములలోనే పఠించగలరు.

'మేము ముస్లిములము ఏకేశ్వరుడైన దేవున్ని మేము విశ్వసించెదము'

శాసనము రద్దు చేయబడినదని వారి దృష్టిలో ఇప్పుడు మిర్జా గులాం అహ్మద్ వాక్యములే శాసనమని వారీ పుస్తకముతో మరో ఫలితమును వెలికితీసినారు. వీరి కుట్రపై ఆశ్చర్యము కలుగును. వీరికి దేవుని భయము ఇసుమంత కూడ లేదు. ఎంతటి ఘోరాతి ఘోరమైన అబద్ధములు పలుకుచున్నారు. ఎంత నిస్సంకోచముగా చెప్పుచున్నారు. వీరి ఈ మాటలే నిజమైనచో మిర్జా గులాం అహ్మద్ చెప్పిన శాసనమును వినుము. దీనిని కూడ నమ్మవలెను, ఏదేని ఒక మాటపై నిలబడవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మాకు బోధించిన

విధముగా మాతో మీరు వ్యవహరించదలచినచో దానిని మా శాసనముగా నమ్ముటకు ఆసక్తి కనబరచినచో ఆ శాసనము ఏమిటో వినుము. ఆ శాసనమిట్లు గలదు.

"మేము ముస్లిములము ఏకేశ్వరుడైన అల్లాహ్‌ను మేము విశ్వసించెదము. కలిమా *(1)* لا إله إلا الله ను నమ్ముతాము. దేవుని గ్రంథము, ఖాతముల్ అన్బియా అయిన అతని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను మేము నమ్ముతాము. దేవదూతలను, ప్రళయ దినమును, స్వర్గము, నరకమును విశ్వసించుతాము. నమాజ్ చదువుతాము. ఉపవాసములు వుంటాము. ఖిబ్లా *(2)* కలిగియున్నాము. అల్లాహ్ అతని ప్రవక్త నిషేధించిన దానిని నిషేధముగా నమ్ముతాము. ధర్మబద్ధము చేసిన దానిని ధర్మబద్ధముగా నమ్ముతాము. శాసనములో మేమెలాంటి హెచ్చుతగ్గులు చేయము. ఇసుమంత కూడ మార్పులు చేర్పులు చేయము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మాకందిన దానిని మేము అర్థము చేసుకున్నను లేదా దాని రహస్యమును తెలుసుకోకున్నను లేదా దాని యదార్థము వరకు చేరకున్నను మేము దానిని స్వీకరించెదము. అల్లాహ్ తఆలా కృపానుసారము మేము విశ్వాసులము, ముస్లిములము."

(నూరుల్ హఖ్ భాగము 1, రూహాని ఖజాయిన్ సంపుటి 8 పుట 7)

వీరి దృష్టిలో అహ్మదీయుల శాసనము ఇదే అయినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెలిపిన శాసనము ఇటులనే యున్నది. యదార్థమేమనగా అబద్ధమునకు కాళ్లుండవు. ఒకసారి ఈ కాలుపై నిలబడగా మరోసారి మరో కాలుపై నిలబడును. ఏదేని ఒక విషయమును స్పష్టముగా నమ్మవలెను. ఈ విషయము నుండి మేము తప్పుకోమని ప్రతిజ్ఞ చేయవలెను.

మరో చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

(1) కలిమా (వాక్యము.) లాఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్ (అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవము లేదు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ప్రవక్త.

(2) మక్కాలో గల ఖానా కాబా వైపు ముఖము చేసి ముస్లిములు ఐదు పూటల నమాజ్ చేస్తారు. ఆ దిశను ఖిబ్లా అందురు.

ఇట్లు తెలిపిరి.

“నేను నిజముగా చెప్పుచున్నాను, దైవ ప్రమాణముతో చెప్పుచున్నాను, నేను నా జమాఅత్ (సభ్యులము) ముస్లిములము. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం, పవిత్ర ఖుర్ఆన్‌ను ఒక ముస్లిం విశ్వసించవలసిన విధముగానే విశ్వసించెదము.”

*(లెక్చర్ లుధ్యానా- రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 260)*

ఈ అపనిందలు ఇలాగే కొనసాగినచో, కల్పిత కథలు జమాఅత్‌కు అంటగట్టడం మాననిచో సమాధానమిచ్చే అవకాశము కూడ మాకు కల్పించనిచో ఒక దేశములో అహ్మదియ్య జమాఅత్ అభిప్రాయ స్వేచ్ఛపై ఆంక్షలు విధించి, కలముపై కూడ ఆంక్షలు విధించినచో, అది తన అభిప్రాయమును తెలుపుటకు సిద్ధమైనచో మార్గములో అనేక ఆటంకములు ఎదురగును, ఇబ్బందులు తలెత్తును, ఎంత అధికముగా కల్పిత, అసత్య ప్రచార మలినము వెదజల్లుచున్నారో, ఎక్కడెక్కడికి ఈ మలినమును చేర్చుచున్నారో అహ్మదియ్య జమాఅత్ తన పరిమిత వసతులతో ఆ ప్రాంతములలో అన్ని చోట్ల సమాధాన సందేశము పంపుట అసాధ్యమే. దీని పరిష్కారమేమిటనే ప్రశ్న ఉత్పన్నమగును. ఒక్కటే పరిష్కారము గలదు. అహ్మదియ్య జమాఅత్ తరపున ప్రపంచ విద్యావంతులందరికి పాకిస్థాన్‌లో యున్నను నేను

## ఛాలెంజ్ చేయుచున్నాను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తఆలా నామమున ప్రమాణము చేసి ఇట్లు ప్రకటించిరి. ముస్లిములందరు నమ్ముచున్నదే నా కలిమా, హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మా ప్రవక్త, ఇస్లాంను స్వీకరించుటకు అనివార్యమైన విషయములన్నిటిని నేను విశ్వసించుచున్నాను. అసత్యులపై ఎంత గంభీరముగా, వైభవముగా శాపము వేసినారో అదే స్థాయిలో వీరు తమ ప్రకటనలలో సత్యులైనచో ప్రమాణము చేయవలెను. విద్యావంతులందరు కలిసి ప్రమాణపూర్వక ప్రకటన పాకిస్థాన్‌లో ముద్రించవలెను. ఇతర దేశములలో దానిని అనువదించి ఇట్లు ముద్రించవలెను. మేము అసత్యులమైనచో దేవుడు మమ్ములను శపించుగాక! ఇహలోకములో కూడ

పరలోకములో కూడ మమ్ములను అవమానమునకు గురి చేయుగాక! అని మేము ప్రకటించుచున్నాము. అహ్మదియ్య జమాఅత్ కలిమా వాస్తవానికి వేరే. ఇది కలిమా చదివినప్పుడు, ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్నప్పుడు మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అని భావింతురు. వారికి వేరే శాసనము గలదు, వారికి వేరే దేవుడున్నాడు, మిర్జా గులాం అహ్మద్ గారిని వీరు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే గొప్పగా భావింతురు. అన్ని కోణములలో గొప్పగా భావింతురు.

సారాంశమేమనగా ఎన్ని అపనిందలు వీరు మోపుచున్నారో, వారిలో ఏమైనా స్వాభిమానము యున్నచో, విశ్వాసమున్నచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందే ప్రమాణము చేసియున్నారు, వీరు కూడ ప్రమాణము చేసినచో అల్లాహ్ తఆలా ఎలా తీర్పును వెలువడించునో చూడగలరు.

శపించుటకు నేను వెనుకడుగు వేస్తాను. కాని వీరు ఎంతగా క్రూరులు, హింసాత్ములు అయినారనగా, వీరిలో అసత్యము, అబద్ధము ఎంత వరకు యున్నదనగా, వీరెంత వరకు తెగించినారని నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక ఛ్యాలెంజ్‌ను వారికి వేయదలచితిని. మీలో కూడ ధైర్యమున్నచో, మీరు వాస్తవముగా ధర్మబద్ధులైనచో, దేవునిపై మీకు నమ్మకము యున్నచో మీరు కూడ ఇటు వంటి ధైర్యము చూపించుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఎంత గొప్పగా అల్లాహ్‌ను సాక్ష్యము, ఉపస్థితునిగా, చూచువానిగా చేయుచు ప్రతిజ్ఞ చేసినారో, ప్రకటించినారో మీరు కూడ పోటీగా వీరు అసత్యులు, పాపాత్ములు, దాంబికులు, నేరస్తులు, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవమానితులు, ధర్మభష్టులు, బహాయీల మాదిరిగా నూతన ధర్మమును సృష్టించినారని అలాగే ప్రకటనలు చేయగలరు. ఆరోపణలలో పేర్కొనబడిన ఈ విషయములన్నిటి ప్రకారము వీరు ప్రకటించినచో అప్పుడు దేవుని తీర్పు ఎలా వెలువడునో చూడగలరు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

“తుదకు నేను మరొకసారి ప్రజలందరికి తెలుపునది ఏమనగా నేను అవిశ్వాసున్ని కాదని అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచున్నాను.

لَا اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ (1) నా విశ్వాసము. وَلٰكِنْ رَّسُوْلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ (2) (అల్ అహ్జాబ్: 17) సూక్తి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించేనని నా విశ్వాసము. నేను నా ఈ విశ్వాసము గురించి అల్లాహ్ తఆలా పవిత్ర నామములు, పవిత్ర ఖుర్ఆన్ అక్షరములు, అల్లాహ్ తఆలా దృష్టిలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశిష్టతల సంఖ్య మేరకు ప్రమాణములు చేయగలను. అల్లాహ్ తఆలా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశములకు విరుద్ధముగా నేనెలాంటి విశ్వాసము కలిగి లేను. ఇలా ఎవరైనా భావించినచో అతడు అపోహలో పడియున్నాడు. ఇప్పటికి ఎవరైనా నన్ను అవిశ్వాసుడిగా భావించినచో, అవిశ్వాసుడనడం వీడనిచో అతడు మరణించిన తరువాత తప్పక ప్రశ్నించబడునని గుర్తుంచుకో వలెను."

*(కరామాతుస్సాదిఖీన్ - రూహానీ ఖజాయిన్ సంపుటి 7 పుట 67)*

సమాధానములో శక్తి గలదు, వైభవము గలదు. కాని దాని వెంటనే కరుణ కూడ గలదు. "మరణించిన తరువాత అతడు ప్రశ్నించబడును" కాని వీరెంత వరకు తెగించినారనగా మేము అసత్యులమైనచో ఈ ప్రపంచములోనే అల్లాహ్ తఆలా మమ్ములను ప్రశ్నించవలెనని వారిప్పుడు అనవలెను. ఈ ప్రపంచములో కూడ మాపై రాళ్లు కురిపించుము, ఆకాశము కూడ రాళ్లు కురిపించవలెనని అను వ్యక్తి అడుగుజాడన వీరు నడుచుచున్నారు.

కనుక ఇటువంటి బరితెగింపును వీరు అవలంభించినారు. కావున మీరు ఇంకా ముందుకెళ్లి ప్రకటించుము, దేవుని ప్రమాణము చేయుము. మేము అసత్యులమైతే అల్లాహ్ తఆలా మమ్ములను శపించుగాక! మేము అసత్యులమైతే అల్లాహ్ తఆలా ఈ ప్రపంచములోనే మమ్ములను ప్రశ్నించవలెను, మమ్ములను నాశనము, అవమానమునకు గురి చేయవలెనని వారిప్పుడు అనవలెను! అహ్మదీయులు ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం కలిమా చదవక మిర్జా గులాం అహ్మద్ కలిమా

(1) అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవము లేదు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ప్రవక్త. (ప్రకాశకులు)

(2) కాని అతడు అల్లాహ్ ప్రవక్త. సందేశహరులందరిని ధృవపరచునట్టివారు. (అల్ అహ్జాబ్:17)

చదువుతారు, ముహమ్మదీయ ధర్మమును నమ్మక మరో ధర్మమును సృష్టించినారు, ఖుర్‌ఆన్‌ను నమ్మక ఖుర్‌ఆన్‌కు విరుద్ధముగా మరో గ్రంథమును విడిగా సృష్టించినారు, వీరి శాసనము బహాయీల ప్రకారము విభిన్నముగా యున్నది, వీరి దేవుడు వేరే, ప్రవక్త వేరే, మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీని వీరు నవూజుబిల్లాహ్ మిన్ జాలిక్ ముహమ్మద్ రసూలుల్లాహ్ (సల్లం) కంటే గొప్పగా మాత్రమే కాదు దేవునిగా నమ్ముతారు. ఈ విషయములన్నియు, ఈ ప్రగల్భాలన్నియు ఇదే పుస్తకములో గలవు.

వీరిలా చేయవలెను. వీరిలా చేసినచో దేవుని ప్రకోప జ్వాల వీరిపై తప్పక పడునని నేను మీకు నమ్మకం కలిగించుచున్నాను. వీరిని దేవుని నిర్ణయము ఎలా ముక్కలు ముక్కలు చేయును, అవమానమునకు గురి చేసి విఫలము చేయునో మీరే చూచెదరు. విఫలము వారి నుదుట వ్రాసియున్నది. కాని మేము సదా కోరునది, దేవునితో ఆశించునదేమనగా అల్లాహ్ తఆలా వారికి మార్గదర్శనము కలిగించుగాక! అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! వీరు తమ పాపముల నుండి దూరముందురుగాక! ఇలా మేము ఎందుకు చేయుదుమనగా మేము దైవత్వమును మా చేతులలో తీసుకోదలచలేదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వయముగా దేవుడు నివారించెను. కాని వీరిలో ఎవరు శిక్షకు గురగుదురు, వీరిలో నుండి ఎవరు సత్యస్వభావము కలిగియున్నారో మాకు తెలియదు. అందుకే పూర్తిగా శపించుటకు మనసు ఒప్పుకోదు. కాని నేనిప్పుడు ప్రవేశపెట్టునది ఎందుకనగా వీరిలో ఎవరైనా ధైర్యవంతులు యున్నచో వారే స్వయముగా ముందుకు వచ్చెదరు. మేము శపించము. వారే స్వయముగా ముందుకు వచ్చి తమ ప్రకటనను బలపరచుచు అసత్యుడైనచో శాపము వేసుకోవలెను. ఇందుకు వారిలో సాహసము యున్నచో ముందుకు రావలెను. అప్పుడు దైవ తీర్పు వారిని ఎలా అవమానమునకు గురిచేయునో మీరు చూచెదరు.” *(ఖుత్బా జుమా 6 మార్చి 1987)*

ابن مریم مرگیا حق کی قسم داخلِ جنت ہوا وہ محترم

(దుర్రె సమీన్) (1) అనగా సత్యపు సాక్ష్యముగా మరియమ్మ కుమారుడు మరణించెను. ఆ మహనీయుడు స్వర్గములో ప్రవేశించెను.

---

(1) విలువైన వజ్రము: హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పద్యముల పుస్తకము.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

نحمدہ ونصلی علیٰ رسولہ الکریم وعلیٰ عبدہ المسیح الموعود

خدا کے فضل اور رحم کے ساتھ

ھوالناصر

# ఆయినా కమాలాతె ఇస్లాం [1]

ప్రమాణము చేయుటకు గల కారణము

"వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా ప్రమాణమును మానవుల ప్రమాణము వలె భావించుటలో చాలా వ్యత్యాసము గలదని ప్రమాణము గురించి మంచిగా గుర్తుంచుకోవలెను. మానవుడు దైవేతరుని ప్రమాణము చేయకూడదని అల్లాహ్ తఆలా నివారించిన ఉద్దేశమేమనగా అతడు అతన్ని దర్శన సాక్షిగా ప్రవేశ పెట్టదలచును. అతడు తన స్వంత విద్యతో అతని మాటను ధృవీకరించగలడు లేదా తిరస్కరించగలడు. కాని ఆలోచించి చూచినచో ప్రమాణముల అసలు ఉద్ధేశము సాక్ష్యమేనని తెలియును. మానవుడు సాధారణ సాక్ష్యములను ప్రవేశపెట్టుటలో విఫలమైనప్పుడు ప్రమాణము చేయు అవసరము ఏర్పడును. ఇలా రెండు లాభములు కలుగును. వీటిని ఒక సాక్ష్యముతో అతడు పొందవలెను. కాని అల్లాహ్ తఆలాతో పాటు మరొకరు ఉపస్థితుడై చూచుచున్నాడు, ధృవీకరించు, తిరస్కరించు, ఏదేని విషయముపై శిక్షించు లేదా మరో విషయముపై అధికారము గలవాడై యున్నాడని విశ్వసించుట పచ్చి అవిశ్వాస వాక్యమగును. అందుకే దైవేతర ప్రమాణము చేయనే కూడదని అన్ని దైవ గ్రంథములలో వ్రాసియున్నది.

కనుక అల్లాహ్ తఆలా ప్రమాణములతో మానవుని ప్రమాణములను పోల్చుట సరియైన విషయము కాదని స్పష్టమైనది. ప్రమాణము సమయమున మానవునికి ఎదురయ్యే కష్టము అల్లాహ్ తఆలాకు ఎదురుకాదు. అతడి ప్రమాణము మరో రకమైనది. అది అతని వైభవము, అతని దైవ నిర్ణయము మేరకు తగినదే."

(ఆయినా కమాలాతె ఇస్లాం-రూహాని ఖజాయిన్ సంపుటి 5 పుట 95,96)

(1) ఇస్లాం విశిష్టతల దర్పణము

دلبرا مجھ کو قسم تری یکتائی کی آپ کو تیری محبت میں بھلایا ہم نے

అనగా నీ ఏకత్వ ప్రమాణముగా నా హృదయము నిండా నీవే యున్నావు. నీ ప్రేమలో నన్ను నేను మరచిపోయినాను.

(ఆయినా కమాలాతె ఇస్లాం-రూహాని ఖజాయిన్ సంపుటి 5 పుట 225)

وَاللهِ اِنِّي قَدْ رَأَيْتُ جَمَالَهٗ بِعُيُوْنِ جِسْمِيْ قَاعِدًا بِمَكَانِيْ

అనగా అల్లాహ్ తఆలా ప్రమాణముగా నా శారీరక కనులతో నా గృహములో నేను మీ సౌందర్యమును చూచినాను.

(ఆయినా కమాలాతె ఇస్లాం-రూహాని ఖజాయిన్ సంపుటి 5 పుట 593)

# హఖీఖతుల్ వహీ [1]

ఈ సమాజములో యూదులు అని నామకరణం చేయబడు కొందరు ప్రజలు జన్మింతురు. ఇలాగే ఈ సమాజములో ఒక వ్యక్తి జన్మించును. అతని పేరు ఈసా, మసీహ్ మౌవూద్ అని పెట్టబడును. హజ్రత్ ఈసాను ఆకాశము నుండి దింపి అతని శాశ్వత ప్రవక్తృత్వ స్థాయిని తొలగించి అనుచర స్థాయి ఇవ్వవలసిన అవసరమేమున్నది. వారి సమాజము వారిని దేవునిగా చేసినందున ఈ చర్య శిక్షగా యుండునని అన్నచో ఇది అవివేక విషయమగును. ఎందుకనగా ఇందులో హజ్రత్ ఈసా (అ) తప్పిదమేమున్నది.

నేనీ విషయములను ఊహ, భావముతో అనక దేవునితో సువార్త వాణి పొంది అంటున్నాను. అతని ప్రమాణమే చేసి చెప్పుచున్నాను. అతడే నాకీ విషయము తెలిపెను. కాలము నా పక్షమున సాక్ష్యమిచ్చుచున్నది. అల్లాహ్ తఆలా సంకేతములు నాకై సాక్ష్యమిచ్చుచున్నవి."

(హఖీఖతుల్ వహీ - రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 32,33)

"నా కాలములోనే రమజాన్ నెలలో సూర్య, చంద్ర గ్రహణము సంభవించెను. సరియైన హదీసులు, పవిత్ర ఖుర్ఆన్, గత పుస్తకముల ఆధారముగా నా కాలములోనే దేశములో మహమ్మారి వ్యాపించెను. నా కాలములోనే క్రొత్త వాహనము రైలు జారీ అయినది. నా కాలములోనే భవిష్యవాణీల ప్రకారము భయంకర భూకంపములు సంభవించినవి.

(1) దైవవాణి తత్వజ్ఞానము.

కనుక నన్ను తిరస్కరించుటలో తొందరపాటుకు సాహసించకూడదని ధర్మబద్ధత కోరడం లేదా!

చూడండి! నా సత్యమునకు వేలాది సంకేతములు బహిర్గతమైనవి, అగుచున్నవి, భవిష్యత్తులో కూడ అగునని నేను దైవ సాక్ష్యముగా చెప్పుచున్నాను. ఇదొక మానవుని ప్రణాళిక అయినచో ఇంతగా అతని సహాయ, సహకారము లభించేది కాదు. బహిర్గతమైన వేలాది సంకేతములలో నుండి ఒకటి రెండింటిని ప్రస్తావించి ఫలానా భవిష్యవాణి పూర్తి కాలేదని ప్రజలను మోసము చేయడానికి ఎత్తిచూపుట న్యాయము, విశ్వాసానికి విరుద్ధమైన విషయము. ఓ అవివేకులారా! బుద్ధిహీనులారా! నీతి, నిజాయితి నుండి దూరమున్న వ్యక్తులారా! వేలాది భవిష్యవాణీలలో మీకు అర్థము కాని విధంగా ఒకటి రెండు పూర్తి అయినందుకు మీరు అల్లాహ్ తఆలా దృష్టిలో నిర్దోషులు కాగలరా! పశ్చత్తాపపడుము. అల్లాహ్ రోజులు సమీపములోనే గలవు. భూమిని కంపించే సంకేతములు బహిర్గతము కానున్నాయి."

(హఖీఖతుల్ వహీ -రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 48)

## హాషియా

"నా సహాయమునకు బహిర్గతమైన అల్లాహ్ తఆలా సంకేతములను నేటి వరకు గణించినచో అవి మూడు లక్షల కంటే ఎక్కువే యుండును. ఇన్ని సంకేతములలో రెండు, మూడు సంకేతములు ఒక వ్యతిరేకుని దృష్టిలో సందేహాస్పదమైనచో వాటి గురించి అల్లరి చేయుట ఇన్ని సంకేతములతో లబ్ధి పొందక పోవడం ఇదే వీరి నిష్టాపరతా. సందేశహరుల భవిష్యవాణీలలో ఇటువంటి ఉదాహరణ లభించదా."

"وَأَمَّا بِنِعْمَةِ رَبِّكَ فَحَدِّثْ అను సూక్తి ఆధారముగా నా గురించి నేనిప్పుడు తెలుపుచున్నాను. అల్లాహ్ తఆలా నన్ను ఆ మూడవ దశలో చేర్చి నాకు ఆ వరమును ప్రసాదించెను. కాని నా కృషితో కాదు, అది నాకు తల్లి గర్భములోనే ప్రసాదించబడెను. నా సహాయమునకు అతడు ఎన్ని సంకేతములను వెలువడించెననగా నేటి తేది అనగా 16 జూలై 1906 వరకు నేను వాటిని ఒక్కొక్కటిగా గణించినచో మూడు లక్షల కంటే

అధికమని నేను అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి చెప్పగలను. ఎవరైనా నా ప్రమాణమును నమ్మలేక పోయినచో నేనతనికి సాక్ష్యము చూపగలను.”

(హఖీఖతుల్ వహీ - రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 70)

“మహమ్మారి కాలంలో ఖాదియాన్‌లో మహమ్మారి జోరుగా కొనసాగుచుండెను. నా కుమారుడు షరీఫ్ అహ్మద్ అనారోగ్యమునకు గురయ్యెను. ఒక తీవ్రమైన జ్వరము వచ్చెను. దానితో బాలుడు పూర్తిగా స్పృహ కోల్పోయెను. అస్పృహలో రెండు చేతులు కొట్టుకుంటుండెను. మానవుడు మరణించక తప్పదు కాని బాలుడు మహమ్మారి జోరుగా యున్న ఈ రోజులలో మృతి చెందినచో మహమ్మారితో మరణించినాడని శత్రువులందరు ఆందోళన చేయుదురని నాకు ఆలోచన కలిగెను. అల్లాహ్ తఆలా తెలిపిన పవిత్ర సువార్తవాణి انّی احافظ کلّ من فی الدار అనగా నీ గృహ నాలుగు గోడల లోపల యున్న ప్రతి ఒక్కరిని నేను మహమ్మారితో రక్షింతునను దానిని తిరస్కరింతురు. ఈ ఆలోచనతో నా హృదయముపై పడిన పిడుగును నేను చెప్పలేను. బాలుని జ్వరము తీవ్రమై, ఇది సాధారణ జ్వరము కాదు, ఇంకేదో ఆపద అని ఆలోచన కలిగిన సమయము సుమారు రాత్రి పన్నెండు అగుచుండెను. అప్పుడు నా హృదయ స్థితి ఎట్లుండెనో నేనేమి చెప్పగలను. అనుకోకుండా బాలుడు మృతిచెందినచో క్రూర స్వభావము గల వ్యక్తులకు సత్యమును అణచివేయుటకు చాలా సాకులు లభించును. ఇదే స్థితిలో నేను వజూ చేసి, నమాజ్ కొరకు నిలబడినాను. నిలబడిన వెంటనే దుఆ ఆమోదము కొరకు గల స్పష్టమైన సంకేతము నాకు లభించినది. ఏ అల్లాహ్ చేతిలో నా ప్రాణము గలదో ఆ దేవుని ప్రమాణము చేసి చెప్పుచున్నాను బహుశా ఇంకా నేను మూడు రకాతులు *(1)* చదివితిని కావచ్చు నన్ను సత్యస్వప్న స్థితి ఆవహించెను. బాలుడు పూర్తిగా ఆరోగ్యముగా యున్నట్లు నేను సత్యస్వప్న స్థితిలోనే చూచితిని. అప్పుడు ఆ సత్యస్వప్న స్థితి ముగిసెను. బాలుడు మంచంపై స్పృహతోనే కూర్చొని మంచినీళ్లు అడుగుచున్నట్లు చూచితిని. నేను నాలుగు

(1) నమాజులోని ఒక అంకము. నిలబడి, మోకరిల్లి, సాష్టాంగము చేసినచో ఒక రకాత్ అగును.

రకాతులు పూర్తి చేసుకొని, వెంటనే అతనికి నీళ్లు అందించినాను. శరీరముపై చెయ్యి పెట్టి చూడగా జ్వరము అసలే లేకుండెను.”

(హాఖీఖతుల్ వహీ-రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 87,88)

“21వ సంకేతము. ఏమనగా సుమారు 30 సంవత్సరములు గడిచినవి కావచ్చును. అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! నా తండ్రి గారు తమ చివరి వయసులో వ్యాధికి గురైరి. ఏ రోజు వారు మరణించవలసి యుండెనో ఆ రోజు మధ్యాహ్నం నాకు وَالسَّمَاءِ وَالطَّارِق సువార్త వాణి అందినది. తక్షణమే ఇది వారి మరణమును సూచించునని హృదయములో ఆలోచన కలిగించబడెను. దీని అనువాదమేమనగా ఆకాశ ప్రమాణము. సూర్యాస్తమయం తరువాత జరిగే ఆపద ప్రమాణము. ఇది అల్లాహ్ తఆలా తరపున తన దాసునికి పరామర్శగా యుండెను. నా తండ్రి గారు సూర్యాస్తమయం తరువాత మరణింతురని నేనప్పుడు అర్థము చేసుకొన్నాను. ఇంకా అనేకులకు ఈ సువార్తవాణి గురించి తెలుపబడెను. ఏ దేవుని చేతిలో నా ప్రాణమున్నదో ఆ దేవుని ప్రమాణముగా అతనిపై అబద్ధము పలుకుట షైతాన్, శాపగ్రస్తుని పని. అలాగే సంభవించినది.”

(హాఖీఖతుల్ వహీ - రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 218)

“అప్పుడు వెంటనే కునుకు వచ్చి రెండవ దైవవాణి اليس الله بكافٍ عبده అనగా దేవుడు తన దాసుని కొరకు సరిపోడా అని అందినది. ఈ దైవవాణితోనే ఒక తీవ్ర గాయము ఒక ఔషధముతో అకస్మాత్తుగా మంచిగైనట్లు హృదయము చాలా దృఢమైనది. యదార్థముగా దైవవాణిలో హృదయమునకు సంతృప్తి కలిగించు ఒక స్వంత ప్రత్యేకత గలదు. దీనికి పూనాది దైవవాణిపై ఏర్పడు నమ్మకమే. దైవవాణి అని ప్రకటన చేసిన తరువాత కూడ మా ఈ దైవవాణీలు అపోహలా లేదా షైతాన్‌కు చెందినవా లేదా రహ్మాన్‌కు చెందినవా తెలియదని అనేవారి దైవవాణీలపై విచారము. ఇటువంటి దైవవాణీల నష్టము లాభము కంటే ఎక్కువే. కాని నేను అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి చెప్పుచున్నాను నేను పవిత్ర ఖుర్ఆన్, ఇతర గ్రంథములను విశ్వసించినట్లే ఈ దైవవాణీలను విశ్వసించుతాను. పవిత్ర ఖుర్ఆన్‌ను అల్లాహ్ తఆలా వాక్యమని ఎంత గట్టిగా, స్పష్టముగా

నమ్ముతానో అదే విధముగా నాపై అవతరించే వాక్యమును కూడ అల్లాహ్ తఆలా వాక్యమని నమ్ముతాను.”

(హఖీఖతుల్ వహీ - రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 219, 220)

“105వ సంకేతము. ఒక సారి నా సోదరుడు కీ॥ శే॥ మిర్జా గులాం ఖాదిర్ గారి గురించి వారి జీవితము చాలా తక్కువ యున్నది. అనగా అత్యధికంగా 15 రోజులున్నవని నాకు స్వప్నములో చూపబడెను. అనంతరం వారు అకస్మాత్తుగా వ్యాధికి గురైరి. తుదకు కేవలం ఎముకలు మాత్రమే మిగిలినవి. ఎంత బక్కగైనారనగా మంచం మీద కూర్చున్నను ఎవరైనా కూర్చున్నారా లేదా మంచము ఖాళీగా యున్నదా అని తెలిసేది కాదు. మలమూత్రములు పైననే పడిపోయేవి. స్పృహ కోల్పోయి యుండేవారు. నా తండ్రి మిర్జా గులాం ముర్తజా గారు చాలా నిపులైన వైద్యులై యుండిరి. ఇప్పుడీ స్థితి నిరాశ, నిస్పృహ కలిగించునది. కేవలం కొన్ని రోజులు మాత్రమే జీవింతురని వారనిరి. అప్పుడు నాలో యవ్వన శక్తి యుండెను. ఆసనాలు చేసే శక్తి కూడ యుండెను. నా స్వభావము ఎలా యున్నదనగా నేను ప్రతి విషయములో అల్లాహ్ తఆలాను సర్వశక్తిమంతుడిగా భావింతును. వాస్తవానికి అతని శక్తుల అంతమును ఎవరు పొందగలరు. అతని వాగ్దానమునకు విరుద్ధముగా లేదా అతని స్థాయికి తగని లేదా అతని ఏకత్వమునకు వ్యతిరేకంగా లేచినచో అతనికి ఏ విషయము అసాధ్యము కాదు. అందుకే నేను ఈ స్థితిలో కూడ వారి కొరకు దుఆ చేయడం మొదలు పెట్టినాను. ఈ దుఆలో మూడు విషయములలో నా జ్ఞానమును పెంచుకోవాలని నేను నిర్ణయించుకొంటిని. ఒకటి ఏమనగా నా దుఆ అల్లాహ్ తఆలా ఆస్థానములో ఆమోదించబడు అర్హత నాకు గలదా ? రెండవది స్వప్నము లేదా సువార్తవాణిలో వచ్చిన హెచ్చరికలో ఆలస్యము కూడ కావచ్చునా ? మూడవది కేవలం ఎముకలు మిగిలినటువంటి రోగి కూడ దుఆతో స్వస్థత పొందవచ్చునా ? తుదకు నేను ఈ కారణముతో దుఆ చేయడం ప్రారంభించితిని. నా ప్రాణము ఎవరి చేతిలో యున్నదో ఆ ఉనికి ప్రమాణముగా చెప్పుచున్నాను. దుఆతోనే మార్పు మొదలైనది. ఇంతలోనే నేను మరో స్వప్నములో తమ వరండాలో

తమ పాదములతో నడుచుచున్నట్లు వారిని చూచితిని. వాస్తవానికి మరో వ్యక్తి వారిని అటు ఇటు త్రిప్పవలసి వచ్చుచుండెను. దుఆ చేయుచు చేయుచు 15 రోజులు గడిచిన తరువాత వారిలో స్వస్థతకు బాహ్య సంకేతములు వెలువడినవి. కొన్ని అడుగులు నడవాలని నాకు కోరిక కలుగుచున్నదని వారు కోరిరి. కొంచెం ఆసరాతో లేచి కట్టె సహాయముతో నడవడం మొదలు పెట్టిరి. అనంతరం కట్టె కూడ వదిలి పెట్టిరి. కొన్ని రోజులకు పూర్తిగా ఆరోగ్యవంతులైరి. అనంతరం 15 సంవత్సరములు బ్రతికి, మృతి చెందిరి."

(హఖీఖతుల్ వహీ - రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 265, 266)

"135వ సంకేతము. నాకు గత 20 సంవత్సరముల నుండి యున్న డయాబెటిస్ (అతి మూత్ర) వ్యాధి వలన కంటి చూపు గురించి చాలా అనుమానము కలిగినది. ఎందుకనగా ఇటువంటి వ్యాధులలో కంటి చూపు పోయే ప్రమాదము అధికంగా యుండును. అప్పుడు అల్లాహ్ తఆలా తన కృపానుసారము ఈ దైవవాణితో నాకు సంతృప్తి, నమ్మకము, శాంతి కలిగించెను. ఆ దైవవాణి ఇట్లు గలదు. نزلت الرحمة علىٰ ثلٰث۔ العين وعلى الأُخريين అనగా మూడు అవయవాలపై కరుణ అవతరించబడెను. ఒకటి నేత్రములు కాగా మరో రెండు అవయవములు. వాటిని స్పష్టము చేయలేదు. నేను అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి చెప్పుచున్నాను. 15, 20 సంవత్సరముల వయసులో నా చూపు యున్నట్లే సుమారు 70 సంవత్సరములకు చేరిన ఈ వయసులో కూడ చూపు గలదు. దైవవాణిలో ప్రసాదించిన కరుణయే ఇది."

(హఖీఖతుల్ వహీ - రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 319)

"138వ సంకేతము: దైవ దాసుల ఆమోదమును గుర్తుపట్టుటకు దుఆ ఆమోదము కూడ గొప్ప సంకేతమగును. వాస్తవానికి దుఆ ఆమోదము కంటే మరో గొప్ప సంకేతము లేదు. ఎందుకనగా దుఆ ఆమోదముతోనే అల్లాహ్ తఆలా ఆస్థానములో దాసునికి గౌరవము, మర్యాద గలదని తెలియును. కాని ప్రతి చోట దుఆ ఆమోదించబడడం తప్పనిసరి కాదు. ఒక్కో సారి వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా తన

ఇష్టమును కూడ చేలాయించును. కాని దైవ ప్రీతుల దుఆలు ఇతరుల కంటే అధికంగా ఆమోదించబడుననే విషయములో కూడ సందేహం లేదు. దుఆ ఆమోద విషయములో ఎవరు వారితో పోటీ పడలేరు. వేలాది నా దుఆలు ఆమోదించబడినవని నేను అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి చెప్పగలను. నేను వాటన్నిటిని వ్రాసినచో ఒక పెద్ద పుస్తకమగును."

(హఖీఖతుల్ వహీ, నిశానె సదాఖత్ - రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 334)

"ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో ఆ దేవుని ప్రమాణము చేసి చెప్పుచున్నాను అతడే నన్ను పంపినాడు, అతడే నా పేరు సందేశహరుడని పెట్టెను. అతడే నన్ను మసీహ్ మౌవూద్ అను నామముతో పిలిచెను. అతడే నన్ను బలపరచుటకు పెద్ద పెద్ద సంకేతములను వెలువడించెను. అవి మూడు లక్షల వరకు చేరును. వాటిలోని కొన్నిటిని ఉదాహరణగా నేనీ పుస్తకములో వ్రాసినాను."

(తతిమ్మ హఖీఖతుల్ వహీ - రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 503)

## "అమెరికా బూటకపు ప్రవక్త డా॥ జాన్ ఎలగ్జాండర్ డూయి నా భవిష్యవాణి వల్లనే మరణించెను"

"196వ సంకేతము: శీర్షికలో వ్రాయబడిన పేరు గల ఈ వ్యక్తి ఇస్లాంనకు బద్ధ శత్రువుగా యుండెను. ఇంతే కాక అతడు బూటకపు ప్రవక్తృత్వ ప్రకటన కూడ చేసియుండెను. ప్రవక్తల నాయకులు, అత్యంత సత్యవంతులు, గొప్ప సందేశహరులు, పవిత్రులకు మార్గదర్శి అయిన మహా గౌరవనీయులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను అసత్యుడు, మోసగానిగా భావించేవాడు. తన దుర్బుద్ధి వలన అతిదూషణలు, అసభ్య పదజాలంతో వారిని ఉచ్చరించేవాడు. సంక్షిప్తమేమనగా పవిత్ర ధర్మముతో వ్యతిరేకత వలన అతనిలో ఘోరమైన అపవిత్ర అలవాట్లు తిష్టవేసెను. పందుల ఎదుట వజ్రములకు విలువ లేనట్లే ఇస్లాం దైవ ఏకత్వమును అతడు అతి హీనంగా చూసేవాడు. దానిని అంతమొందించాలని ఆశించేవాడు. హజ్రత్ ఈసాను దేవునిగా

భావించేవాడు. ముగ్గురు దేవుళ్ల విశ్వాసమును ప్రపంచమంతటా వ్యాపింపజేయాలని ఎంతో ఉద్రేకము కలిగి యుండెను. నేను వందలాది పుస్తకములను చదివినాను. కాని ఇంతటి ఉద్రేకము మరెవరిలో చూడలేదు."

(తతిమ్మ హఖీఖతుల్ వహీ-రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 504,505)

"నా అసలు కార్యము శిలువను ఓడించుట అయినందున అతను చని పోవడంతో శిలువ లోని ఒక పెద్ద భాగము విరిగి పోయినది. ఎందుకనగా శిలువను బలపరచుటలో అతడు మొత్తం ప్రపంచములో మొదటి స్థాయి కలిగియుండెను. అతడు సందేశహరుడనని కూడ ప్రకటన చేసెను. నా దుఆతో ముస్లిములందరు నాశనమగుదురు, ఇస్లాం అంతమైపోవును, ఖానా కాబా *(1)* నిర్మానుష్యమగునని అనేవాడు. కనుక అల్లాహ్ తఆలా నా చేతిలో అతన్ని హతమార్చెను. అతని మరణముతో పందిని హతమార్చు భవిష్యవాణి చాలా స్పష్టముగా పూర్తి అయినదని నాకు తెలుసు. బూటకపు ప్రవక్తృత్వ ప్రకటన చేసి పంది వలె అబద్ధపు మలినమును తిన్న వ్యక్తి కంటే ప్రమాదకరము మరెవరుండును. అతడు స్వయముగా వ్రాసిన ప్రకారము సుమారు ఒక లక్ష మంది పెద్ద ధనికులు అతని వెంట యుండిరి. ముసైలమా కజ్జాబ్, అస్వద్ అన్సీ *(2)* వ్యక్తిత్వము ఇతని స్థాయికి చాలా తక్కువ అనుటలో సత్యము గలదు. ఇతని వలె వారు ఖ్యాతి కూడ గడించలేదు. ఇతనితో పోల్చినచో వారు కోట్ల రూపాయల ధనికులు కూడ కాకుండిరి. మసీహ్ మౌవూద్ చేతిలో పంది మరణించునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి ప్రకారము మరణించిన పంది ఇతడేనని నేను అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి చెప్పగలను."

(తతిమ్మ హఖీఖతుల్ వహీ - రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 513)

(1) పవిత్ర ఖానా కాబా- సవూది అరేబిలోని మక్కా నగరములో గల మస్జిదుల్ హరామ్ ఆవరణలో నిర్మితమైన ముస్లిముల పవిత్రమైన గొప్ప కట్టడము.
(2) హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో ప్రవక్తగా బూటకపు ప్రకటన చేసిన వ్యక్తి.

## మూడు వేల రూ॥ల ప్రకటన మూడవ సారి

ఆథమ్ గురించి వారిట్లనిరి.

"అతడు బహిరంగ సభలో మా ఎదుట ఈ స్పష్టమైన, నిర్ణీత పదములలో ప్రమాణము చేయవలెను. భవిష్యవాణి కాలములో నేను ఇస్లాం వైపు ఇసుమంత కూడ ఆకర్షితుడను కాలేదు. ఇస్లాం సత్యము, వైభవము నా హృదయముపై ఎలాంటి భయంకరమైన ప్రభావము కూడ వేయలేదు. ఇస్లామీయ భవిష్యవాణి ఆధ్యాత్మిక భయము కొంచమైనా నా హృదయముపై పడలేదు. ఇంతేకాక మసీహ్‌ని దేవునిగా, దేవుని కుమారునిగా, కఫ్ఫారహ్‌ను పూర్తిగా నేను నమ్ముచూ వచ్చినాను. నేను వాస్తవ విరుద్ధముగా మాట్లాడుచు నిజమును దాచి పెట్టుచున్నచో ఓ సర్వశక్తిమంతుడైన దేవుడా అసత్యులపై పడే భయంకరమైన శిక్షతో ఒక్క సంవత్సరములోపు నన్ను నాశనము చేయుము. ఇటుంటి ప్రమాణమును మేము వారితో అడుగుచున్నాము. ఇందుకు మేము ప్రకటనలు ప్రచురించుచు నేడు మూడు వేల రూ॥ల వరకు చేరుకున్నాయి. మేము ప్రమాణము చేసి చెప్పుచున్నాము. ఒక దస్తావేజు తీసుకొని అనగా 9 సెప్టెంబర్ 1894 తేదీనాటి ప్రకటన నిబంధనలకు లోబడి ఈ మూడు వేల రూపాయలు ప్రమాణము చేయకముందే చెల్లింతుము. తరువాత ప్రమాణము తీసుకొందుము.... ఇప్పటికైనా ప్రమాణము చేయుటకు వారు ముందుకు వస్తారని ఎవరికైనా నమ్మకమున్నదా! లేనే లేదు. వారు అసత్య మృత్యువుతో మరణించిరి. సమాధి నుండి ఇప్పుడెలా రాగలరు."

(మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 2 పుట 67-68

ప్రచురణ అష్షిర్కతుల్ ఇస్లామియ రబ్వా 1972 సం॥) (1)

## తజల్లియాతె ఇలాహియ్య (2)

"మా వ్యతిరేక మౌల్వీల విమర్శలు ఇవి. ఖుర్ఆన్, హదీస్ విద్యను చదివి మట్టిలో కలిపినారు. హెచ్చరిక గల భవిష్యవాణీలు, వాగ్దానము

(1) అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ముద్రణ విభాగము.

(2) దైవ ప్రకటనలు.

గల భవిష్యవాణీలలో గల వ్యత్యాసము ఇప్పటి వరకు వారికి తెలియదు.

ఆథమ్ సంఘటన తరువాత లేఖ్రామ్ గురించి చేసిన భవిష్యవాణిలో ఎలాంటి నిబంధన లేకుండెను. ఇందులో స్పష్టముగా సమయము, మరణించే తీరు చెప్పబడెను. అదెంత స్పష్టముగా పూర్తి అయినదో దానినే గమనించవలసి యుండెను. అసూయతో హృదయదము అంధమైనప్పుడు ఎవరు గ్రహింతురు. హృదయదములో ఇసుమంత కూడ న్యాయము యున్నచో ఒక సులభమైన పద్ధతి వారికి చూపబడెను. ఏ భవిష్యవాణీలు పూర్తి కాలేదని వారికి విమర్శ గలదో వాటిని వ్రాసి అవి ఎన్నో నా ముందు ప్రవేశపెట్టవచ్చును. పూర్తి అయిన భవిష్యవాణీలు ఎన్నో నాతో సాక్ష్యము కోరవచ్చును. ఈ పరీక్ష ద్వారా వారి ముసుగులన్నియు తొలగిపోవును. నేను అల్లాహ్ తఆలా సాక్ష్యముగా తెలుపుచున్నాను విమర్శించదగినవి వారి వద్ద ఒకటి రెండు హెచ్చరిక గల భవిష్యవాణీలే మిగులును. వాటితో నిబంధన కూడ యుండెను. భీతి, భయపడినందున అవి ఆలస్యమైనవి. అవి పశ్చత్తాపము, క్షమాపణ, దానము, దుఆతో తొలగిపోవునని వాటి గురించి అల్లాహ్ తఆలా ప్రాచీన చట్టము గలదు.”

(తజల్లియాతె ఇలాహియ్యా - రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 406-408)

“అవివేకులైన నా వ్యతిరేకులకు అల్లాహ్ తఆలా రోజు రోజుకు వివిధ రకాల సంకేతములను చూపుచు అవమానపరచుచున్నాడు. నేను అతని ప్రమాణమే చేసి చెప్పుచున్నాను అతడు ఇబ్రాహీమ్‌తో (అ) తో మాట్లాడి, సంబోధించినట్లు, అనంతరం ఇస్‌హాఖ్ (అ), ఇస్మాయీల్ (అ), యాఖూబ్ (అ), యూసుఫ్ (అ), మూసా (అ), మరియమ్మ కుమారుడు యేసు (అ), అందరి తరువాత మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో సంభాషించి, వారిపై అందరికంటే అధిక కాంతివంతమైన, పవిత్రమైన సువార్త వాణి అవతరింపజేసెను. ఇటులనే అతడు నన్ను కూడ తన సంభాషణ, సంబోధనతో సత్కరించెను. కాని నాకీ సత్కారము కేవలం ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణ వల్లనే లభించినది.

నేను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజములో లేకున్నచో, వారిని అనుసరించనిచో ప్రపంచ పర్వతములన్నిటికి సమానంగా నా కర్మలు యున్నను నేనీ సంభాషణ, సంబోధన సత్కారమును ఎన్నటికి పొందేవాడిని కాదు. ఎందుకనగా ఇప్పుడు ముహమ్మదీయ ప్రవక్తృత్వము తప్ప మిగతా ప్రవక్తృత్వములన్నియు మూసి వేయబడినవి. శాసనము గల ప్రవక్త ఎవరు రాలేరు. శాసనరహిత ప్రవక్త రావచ్చును కాని ముందుగా సమాజపు వ్యక్తి అయి యుండవలెను”

(తజల్లియాతె ఇలాహియ్యా - రూహానీ ఖజాయిన్ సంపుటి 20 పుట 411-412)

## సిరాజె మునీర్ [1]

“మా హృదయ స్థితి ఇప్పుడు చాలా విచిత్రముగా యున్నది. బాధతో పాటు ఆనందము కూడ గలదు. బాధ ఎందుకనగా లేఖ్రామ్ పశ్చాత్తాపపడినచో బాగుండును. కనీసం ఎక్కువ కాకున్నా దూషణలను వీడినా నేను అల్లాహ్ ప్రమాణముగా చెప్పుచున్నాను అతని కొరకు దుఆ చేసేవాడిని. అతడు ముక్కలు ముక్కలు చేయబడినను బ్రతుకునని నేను ఆశించేవాడిని. నాకు తెలిసిన దేవునికి ఏదియును అసాధ్యము కాదు. భవిష్యవాణి ఎంతో స్పష్టముగా పూర్తి అయినందుకు ఆనందము గలదు.”

(సిరాజె మునీర్ – రూహానీ ఖజాయిన్ సంపుటి 12 పుట 28)

“బరాహీనె అహ్మదియ్య పుట 238, 239లో వ్రాసి యున్న పన్నెండవ భవిష్యవాణి ఖుర్ఆన్ విజ్ఞానము. ఈ భవిష్యవాణి అసలు ఉద్దేశమేమనగా అల్లాహ్ తఆలా ఇట్లనెను. అసత్యమును అంతమొందించే ఖుర్ఆన్ విజ్ఞానము నీకు నొసంగబడెను. ఇదే భవిష్యవాణిలో ఇట్లు తెలిపెను. ఇద్దరు వ్యక్తులకు ఎంతో శుభము అందించబడెను. వారిలో ఒకరు ఉపాధ్యాయులు. వారే ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం, మరొకరు విద్యార్థి అనగా ఈ పుస్తక రచయిత. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా నుడివిన ఈ సూక్తి వైపు కూడ ఇందులో సంజ్ఞ గలదు.

(1) ప్రకాశము గల దీపము.

وَآخَرِينَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوا بِهِمْ (అల్ జుమా:4) అనగా ఈ ప్రవక్త విద్యార్థులు మరికొందరు కూడ యున్నారు. వారిప్పుడే వ్యక్తము కాలేదు, అంతిమ కాలములో వ్యక్తమగుదురు. ఈ సూక్తిలో ఈ విధేయుని వైపే సంజ్ఞ గలదు. ఎందుకనగా ఇప్పుడే భవిష్యవాణిలో ప్రస్తావించిన విధముగా ఈ విధేయుడు ఆధ్యాత్మికముగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిశ్యువులలో గలడు. ఖుర్ఆన్ బోధనలను సూచించు ఈ భవిష్యవాణి ధృవీకరణ కొరకే కరామాతుస్సాదిఖీన్ రచించబడెను. దీని వైపు ఏ వ్యతిరేకి కూడ శ్రద్ధ వహించలేదు. ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో ఆ అల్లాహ్ ప్రమాణముగా ఖుర్ఆన్ జ్ఞాన, విజ్ఞానములను అర్థము చేసుకొనుటలో ప్రతి వ్యక్తిపై నాకు విజయము నొసంగబడెను. నేను ఖుర్ఆన్ విశ్లేషణ కొరకు పదే పదే వారిని పిలిచిన విధముగా ఎవరైనా వ్యతిరేకుడైన మౌల్వీ నాకు పోటీగా వచ్చియున్నచో అల్లాహ్ అతన్ని అవమానమునకు గురి చేసి అభాసు పాలు చేయును. నాకు నొసంగబడిన ఈ ఖుర్ఆన్ భావము వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా ఒక్క సంకేతము."

(సిరాజె మునీర్ - రూహాని ఖజాయిన్ సంపుటి 12 పుట 40-41)

"బరాహీనె అహ్మదియ్య పుట 227లో మలావమల్ నామము గల ఒక ఆరియా గురించి ఒక భవిష్యవాణి గలదు. అతడిప్పటి వరకు సజీవముగానే యున్నాడు. అతడు తీవ్ర జ్వరముతో బాధపడుచుండెను. ఒక రోజు అతడు నా వద్దకు వచ్చి జీవితముతో విరక్తి చెంది ఎంతో ఆందోళనకరంగా రోధించెను. అతడు ఆ రోజు ఒక భయంకరమైన స్వప్నము కూడ చూసి యుండెను. నాకు గుర్తున్నంత వరకు ఆ స్వప్నములో అతన్ని ఒక విషపూరిత సర్పము కాటేసెను. అనంతరం విషము పూర్తి శరీరములో వ్యాపించెను. ఆ స్వప్నము అతన్ని తీవ్ర బాధకు గురి చేసెను. అంతకు ముందు భోజనము తరువాత వేడెక్కే సాధారణ జ్వరము కూడ అతన్ని ఇబ్బందికి గురి చేసెను. అందుకే అతడు వ్యాకులతతో సుమారు నిరాశ స్థితిలో యుండెను. నా వద్దకు వచ్చి రోధించెను. అందుకే నా హృదయము అతని స్థితిపై మెత్తబడెను. గతములో షరమ్పత్ నామము గల ఆరియా కొరకు దుఆ చేసినట్లే నేను ఏకేశ్వరుడైన అల్లాహ్ ఆస్థానములో

అతని కొరకు దుఆ చేసినాను. అప్పుడు నాకీ దైవవాణి అందెను. అది బరాహీనె అహ్మదియ్య పుట 227లో వ్రాసి యున్నది. قُلْنَا يَا نَارُ كُونِي بَرْدًا وَّسَلَامًا అనగా చల్లబడుము, శాంతించుమని మేము జ్వరముతో కూడిన అగ్నిని ఆదేశించితిమి. తక్షణమే అక్కడే యున్న అతనికి ఈ దైవవాణి గురించి తెలుపబడెను. నా దుఆ శుభముతో అతడు తప్పక కోలుకొనునని అనేకులకు తెలుపబడెను. ఆ తరువాత ఒక్క వారము గడవక ముందే అల్లాహ్ తఆలా కృపానుసారము ఆ ఆరియాకు స్వస్థత కలిగెను.

.... ఈ సంఘటన యదార్థమైనది, ఇందులో ఎలాంటి కల్పితము లేదా అధిక ప్రసంగము లేదని నేను అల్లాహ్ తఆలా ప్రమాణముతో చెప్పుచున్నాను."

(సిరాజె మునీర్ - రూహాని ఖజాయిన్ సంపుటి 12 పుట 62)

"మనము న్యాయమైన కోణములో చూచినప్పుడు మొత్తం ప్రవక్తృత్వ పరంపరలో అతి గొప్ప స్థాయి గల పురుషులు ప్రవక్త సల్లం, సజీవ ప్రవక్త అల్లాహ్ గొప్ప స్థాయి ప్రియమైన ప్రవక్తగా ఒక్క పురుషుడే మనకు తెలుసు. అనగా అతడే ప్రవక్తల నాయకులు అవతార పురుషులకు గర్వకారణము, సందేశహరులందరి కిరీటం, వారి పేరే ముహమ్మద్ ముస్తఫా, అహ్మద్ ముజ్తబా సల్లల్లాహు అలైహి వసల్లం. గతములో వేల సంవత్సరముల వరకు లభించిన కాంతి అతని అడుగుజాడలో 10 రోజులు నడిచినచో లభించును. మనము అనుసరించినచో మమ్ములను కూడ తిరస్కరించబడిన, అవమానించబడిన, నల్లటి హృదయులుగా చేయదలచిన పుస్తకములు ఎటువంటివి. ఏ పుస్తకముల నీడ పడినచో మనము కూడ నిర్జీవులుగా మారినచో అటువంటి వాటిని సజీవ ప్రవక్తృత్వము అనవచ్చునా. ఇవన్నియు నిర్జీవమని నిశ్చయముగా భావించుము. నిర్జీవికి మరొక నిర్జీవి వెలుతురు ప్రసాదించునా? యుసూను పూజించుట ఒక విగ్రహమును పూజించినట్లే అగును. ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో ఆ ఉనికి ప్రమాణముగా తెలుపుచున్నాను. నా కాలములో అతడున్నచో అతను వినయముతో సాక్ష్యమివ్వవలసి యుండెను. ఎవరైనా అంగీకరించినా అంగీకరించక పోయినా ఇదే సత్యము. శుభము

సత్యములోనే గలదు. తుదకు దాని కాంతి ప్రపంచముపై పడును.”
(సిరాజె మునీర్ - రూహాని ఖజాయిన్ సంపుటి 12 పుట 82)

## బరకాతుద్దుఆ [1]

“ఇప్పుడు నేను అల్లాహ్ తఆలా కొరకు మాత్రమే సయ్యద్ గారి సేవలో సాక్ష్యమును ప్రవేశపెట్టుచున్నాను. బహుశా అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! కనుక ఓ చిరంజీవి సయ్యద్! నేను వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా ప్రమాణముతో చెప్పుచున్నాను సూర్య కిరణాలు గోడపై పడినట్లే దైవవాణి ఆకాశము నుండి హృదయముపై పడును. నేను ప్రతి రోజు తిలకించుచున్నాను. అల్లాహ్ సంభాషించే సమయము వచ్చినప్పుడు మొదటగా నాకు ఒక్కసారిగా కునుకు వచ్చును. అప్పుడు నేనొక మార్చబడిన వస్తువు వలె అగుదును. నా ఆలోచన, నా భావ శక్తి, నా స్పృహ చెప్పడానికి మిగిలియుండును. కాని ఒక శక్తివంతమైన ఉనికి నన్ను తన అరచేతిలో పెట్టుకున్నట్లు భావింతును. నా ఉనికి నరాలన్ని అతని చేతిలోనే యున్నట్లు నాకు తెలియును. నాకున్నదంతయు ఇప్పుడు నాది కాదు అతనిదేనని నేను ఊహింతును”

(బరకాతుద్దుఆ హాషియా-రూహాని ఖజాయిన్ సంపుటి 6 పుట 22)

“చివరగా నేను ప్రతి ముస్లింనకు ఉపదేశ రూపంలో చెప్పునదేమనగా ఇస్లాం కొరకు నిద్రను వీడుము. ఇస్లాం తీవ్ర సంకటములో యున్నది. ఇదిప్పుడు బలహీనంగా యున్నందున దీనికి సహకరించుము. నేను ఇందుకే వచ్చినాను. ఖుర్ఆన్ విజ్ఞానము అల్లాహ్ తఆలా నాకు నొసంగెను. తన పుస్తక జ్ఞాన, విజ్ఞానములను నాకు తెలిపెను. మహిమలు నాకు ప్రసాదించెను. ఈ వరముతో మీరు కూడ లబ్ది పొందుటకు నా వైపు రాగలరు. ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో అతని ప్రమాణముగా నేను అల్లాహ్ తఆలా తరపున పంపబడినాను. ఇంత ఘోర సంకటముతో కూడిన బహిరంగ పీడనములు ఏర్పడినను శతాబ్ద

(1) దుఆ శుభములు.

ఆరంభములో ఒక సంస్కర్త స్పష్టమైన ప్రకటనతో రావలసిన అవసరం లేకుండెనా. త్వరలో నా కార్యముల ద్వారా మీరు నన్ను గుర్తింతురు.”

(బరకాతుద్దుఆ హాషియా-రూహాని ఖజాయిన్ సంపుటి 6 పుట 36)

## దాఫివుల్ బలా

“ఈ కరపత్రము ప్రచురించిన తరువాత మౌల్వీ అహ్మద్ హుసేన్ ఒక కరపత్రము ప్రమాణముతో ప్రచురించి, అమ్రూహను మహమ్మారితో రక్షించినచో అనగా కనీసం మూడు శీతా కాలములు శాంతితో గడిచిపోయినచో నేను దేవుని తరపున కాదు. దీనిని మించి ఎటువంటి తీర్మానము చేయబడును. నేను కూడ అల్లాహ్ తఆలా ప్రమాణముతో చెప్పుచున్నాను. సందేశహరులు వాగ్దానము చేసిన మసీహ్ మౌవూద్‌ను నేనే. నా గురించి, నా కాలము గురించి అనగా అప్పుడు ఆకాశమున సూర్య, చంద్ర గ్రహణములు సంభవించునని, తీవ్ర మహమ్మారి వ్యాధి వ్యాపించునని పాత నిబంధనలో, క్రొత్త నిబంధనలో, పవిత్ర ఖుర్‌ఆన్‌లో వార్త గలదు. ఇదే నా సంకేతము.”

(దాఫివుల్ బలా వ మియారుల్ అస్తియా శీర్షిక తావూన్-
రూహాని ఖజాయిన్ సంపుటి 18 పుట 238)

## సనాతన్ ధరమ్ (1)

“దేవుని శాసనమును అర్థము చేసుకొనుటకు మొదట హృదయమును మానసిక ఉత్తేజముల నుండి పవిత్రము చేసుకోవలెను, అప్పుడు అల్లాహ్ తరపున హృదయముపై కాంతి అవతరించునని నేను అల్లాహ్ తఆలా ప్రమాణముగా చెప్పుచున్నాను. ఇదే సత్యము. అంతర్గత కాంతి లేనిదే వాస్తవము అర్థము కాదు. ఇందుకే అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లు తెలిపెను. لَّا يَمَسُّهُ إِلَّا الْمُطَهَّرُونَ (అల్‌వాఖిఅ: 80) అనగా ఇది పవిత్రుని శాసనము. ఎవరైనా పవిత్రులు కానిదే దాని రహస్యములను తెలుసుకోలేరు.”

(సనాతన్ ధరమ్- రూహాని ఖజాయిన్ సంపుటి 19 పుట 473,474)

(1) నేడు హిందు ఇజమ్ అనబడుచున్న దానికి పూరాతన లేదా అసలు పేరు సనాతన్ ధరమ్. సనాతన ధర్మమనగా శాశ్వతమైన ధర్మము.

## హాషియా అర్బయీన్ [1]

"విచారమేమనగా అవివేక ప్రజలు విద్యకు పోటీగా పీర్ మెహర్ అలీ షాహ్ గోల్డవీ గురించి అనవసరముగా విజయ ఢంకా మోగించినారు. నన్ను గట్టిగా దూషించినారు. అతనికెదురుగా నన్ను మూర్ఖుడు, అవివేకి అని నిర్ధారించినారు. వారి దృష్టిలో వారు అరబి విశ్లేషణ వ్రాయుటకు సిద్ధముగా య్నునను ఈ ఉద్దేశముతోనే లాహోర్ వచ్చినను నేను ఈ మహిమ గల, వీరుని వ్యక్తిత్వమునకు భయపడినాను. కాని నేను వారి గొప్ప స్థాయి, విద్యా వైభవమును చూచి భయపడి పారిపోయినాను. కనుక ఓ ఆకాశమా! అసత్యులపై శాపము వేయుము. ఆమీన్. ఓ పాఠకులారా! అదే సమయమున అనగా క్రీ.శ.7 డిసెంబర్ 1900 తేదీన శుక్రవారము అసత్యున్ని అభాసు పాలు చేయుటకు అల్లాహ్ తఆలా నా హృదయములో ఒక విషయము వేసెను. ఎవరి నరకము అసత్యుల కొరకు మండుచున్నదో ఆ అల్లాహ్ తఆలా ప్రమాణముగా చెప్పుచున్నాను తీవ్ర నిరాకరణను చూచి నేను స్వయముగా ఈ అసాధారణ పోటీ కొరకు మనవి చేసినాను. నా ఉద్దేశము పూర్తిగా నిష్ప్రయోజనమైన రీతిలో పీర్ మెహర్ అలీ షాహ్ వ్రాత పూర్వక సంభాషణతో పాటు బైఅత్ నిబంధన ప్రవేశపెట్టనిచో లాహోర్, ఖాదియాన్ లో మంచు పర్వతములు పడినను, తీవ్ర శీతల రోజులైనను నేను లాహోర్ చేరుకొని ఆకాశ సంకేతమంటే ఇట్లుండునని నేనతనికి చూపేవాడిని."

(హాషియా అర్బయీన్ నం.4-రూహాని ఖజాయిన్ సంపుటి 17 పుట 448,449)

## జమీమ రిసాలా అన్జామె ఆథమ్ [2]

"అల్లాహ్ నన్ను అసత్యుల వలె నాశనం చేయక పోవడమే ఒక నిష్టాపరునికి సరిపోయేది. అంతేకాక నా బాహ్యము, అంతర్గతము, నా శరీరము, నా ఆత్మపై నేను గణించలేని సంఖ్యలో ఉపకారములు చేసెను.

(1) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములలో ఒక పుస్తకము అర్బయీన్. ఇదొక అరబి పదము. దీని అర్థము నలభై.
(2) 'ఆథమ్ అంతము' అను పుస్తకమునకు అనుబంధము.

దైవవాణి, సంభాషణను ప్రకటించినప్పుడు నేను యవ్వనములో యుంటిని. ఇప్పుడు నేను వృద్ధుడనైతిని. ఆరంభ ప్రకటనకు 20 సం॥ల కంటే అధిక కాలము గడిచిపోయినది. నా కంటే చిన్న వయస్కులైన నా ప్రియ మిత్రులు అనేకులు చనిపోయినారు. అతడు నాకు సుదీర్ఘ వయసు ప్రసాదించెను. ప్రతి కష్టములో నాకు సహాయకారి, సంక్షరకునిగా యున్నాడు. దేవునిపై అసత్యము తెలిపే వారి చిహ్నములు ఇటులే యుండునా. ఇప్పటికి మౌల్వీలు నన్ను అసత్యునిగానే భావించినచో దీనిని మించి మరో నిర్ణయము గలదు. నేను ప్రచురించిన ఆయా దైవవాణీలను చేతిలో పెట్టుకొని మౌల్వీ గార్లతో ముబాహిల చేయుదును.

అదెలా అనగా అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి చెప్పెదను. వాస్తవానికి నేనతని సంభాషణ, సువార్తవాణితో సత్కరించబడినాను. ఇస్లాంకు విరుద్ధముగా యున్న అతి పెద్ద పీడనమును దూరము చేయుటకు యదార్థముగా అతడే నన్ను 14వ శతాబ్ద ఆరంభములో పంపెను. అతడే నన్ను ఈసాగా నామకరణం చేసెను. శిలువ ఓటమి కొరకు నన్ను నియమించెను. కాని బాహ్య ఆయుధముతో కాదు."

(అన్జామె ఆథమ్-రూహాని ఖజాయిన్ సంపుటి 11 పుట 50,51)

"మా వ్యతిరేకులు చిక్కుకున్న ఈ బాధల నుండి రక్షించుట అల్లాహ్ తఆలా కరుణ, శుభము మాత్రమే. ఆ ఏకేశ్వరుడైన అల్లాహ్ తఆలా ప్రమాణముతో నేను చెప్పుచున్నాను ముబాహిల కంటే పూర్వము కూడ అతడు సదా నా సంరక్షకుడిగా యుండెను. కాని ముబాహిల తరువాత ఎటువంటి ఆధ్యాత్మిక, ప్రాపంచిక శుభములు అవతరించినవనగా నేను వాటి ఉదాహరణ గతములో పొందలేను."

(జమీమ రిసాలా అన్జామె ఆథమ్-రూహాని ఖజాయిన్ సంపుటి 11 పుట 314

"ఆరవ విషయం ఏమనగా ఈ విషయములలోని దేనిని అంగీకరించనిచో నాతో, నా జమాఅత్‌తో ఏడు సంవత్సరముల వరకు ఇలా శాంతి ఒప్పందము చేసుకొనుము. తిరస్కరణ, నిరాకరణ, దూషణలతో తమ నోరును మూసివేయుము. ప్రతి ఒక్కరితో ఆప్యాయత,

సత్ప్రవర్తనలతో వ్యవహరించుము. దైవ ప్రకోపముతో భయపడి ముస్లిముల సాంప్రదాయము ప్రకారము కలుసుకొనుము. ప్రతి దుష్టత్వము, మలినమును వీడుము. ఈ ఏడు సంవత్సరములలో దైవ సహకారముతో నా తరపున ఇస్లాం సేవలో స్పష్టమైన సేవ బహిరంగము కానిచో మసీహ్ చేతిలో అసత్య మతములు తప్పక మరణించునని వ్రాసియున్నట్లు ఈ మరణము అసత్య మతములపై నా ద్వారా సంభవించినచో అనగా అల్లాహ్ తఆలా నా ద్వారా ఇస్లాం కీర్తి పెరిగే, నలు వైపుల ప్రజలు ఇస్లాంలో చేరడం ప్రారంభమయ్యే, క్రైస్తవ అసత్య ఆరాధ్య దైవము అంతమయ్యే ఆ సంకేతమును బహిర్గతపరచనిచో, ప్రపంచము ఒక క్రొత్త రంగులో మారనిచో నేను అల్లాహ్ తఆలా ప్రమాణముగా చెప్పుచున్నాను నా పట్ల నేను అసత్యుడనని భావింతును. నేను అసత్యుడను కాదని అల్లాహ్ తఆలాకు తెలుసు."

(జమీమ అన్జామె ఆథమ్-రూహాని ఖజాయిన్ సంపుటి 11 పుట 311-319)

"అబ్దుల్ హాఖ్ ఘజ్నవి, అబ్దుల్ జబ్బార్ తమ దుష్టత్వము, మలినము వలన తిరస్కరణ, దూషణలపై పట్టుబట్టుచున్నందున తమ దివంగత గురువు వాక్యములను పరిశోధించుట సమంజసమైన విషయమగును. వారి మరణాదేశము పట్ల అవిధేయత వహించి వారి తిరస్క ృతులుగా కూడ కాకూడదు. ఆ మహానుడైన అబ్దుల్లాహ్ తన జీవిత కాలములో నా పేరున కూడ రెండు ఉత్తరములు పంపెను. ఆ ఉత్తరములలో ఖుర్ఆన్ సూక్తుల దైవవాణితో మీరు అవిశ్వాసులపై విజయులగుదురని నాకు శుభవార్త పంపెను. నేను మీ ప్రకటనను ధృవీకరించుచున్నానని మరణము తరువాత (స్వప్నములో) నాకు తెలిపెను. నేను అల్లాహ్ తఆలా ప్రమాణముతో చెప్పుచున్నాను వారు నా ప్రకటనను విని ధృవీకరించిరి. స్పష్టమైన పదములలో నాతో ఇట్లనిరి. "నేను ప్రపంచములో యున్నప్పుడు ఇటువంటి వ్యక్తి వచ్చునని నేను ఆశించేవాడిని." ఇవి వారి పదములే. ولعنة الله على الكاذبين۔'

(జమీమ రిసాలా అన్జామె ఆథమ్-రూహాని ఖజాయిన్ సంపుటి 11 పుట 343)

## రిసాలా ఆస్మాని ఫైస్ల [1]

"మియాం నజీర్ హుసేన్ నిష్టాపరత, నీతి పద్ధతిని పూర్తిగా వీడినాడని స్పష్టమగుగాక! నేను ఢిల్లీలో మూడు కరపత్రములు ముద్రించితిని. నా కరపత్రములలో నేను ముస్లిం అని ఇస్లాం విశ్వాసము కలిగియున్నానని పదే పదే వ్యక్తపరచతిని. ఇంతే కాక నేను అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి ఇట్లు సందేశము పంపితిని. ఇస్లాం విశ్వాసమునకు విరుద్ధమైన ఎటువంటి విషయము నా ఉపన్యాసము, రచనలలో లేదు. విమర్శకుల స్వంత అపోహలు మాత్రమే గలవు. వాస్తవానికి నేను ఇస్లాం సర్వ విశ్వాసములను మనసా వాచా విశ్వసించుతాను. ఇస్లాం విశ్వాసమునకు వ్యతిరేకమైన విషయముతో దూరమున్నాను."

(రిసాలా ఆస్మాని ఫైస్ల - రూహాని ఖజాయిన్ సంపుటి 4 పుట 312)

వారు ఈ ఆధ్యాత్మిక పోటీలో తమను అవిశ్వాసి అని ప్రకటించిన మొత్తం మత గురువులు, పీఠాధిపతులు, మొత్తం విద్యావంతులను కూడ పోటీకి ఆహ్వానించిరి.

"నేనీ పోటీలో పరాజయం పాలైనచో నేను అసత్యుడనని స్వయముగా అంగీకారమును ముద్రించుతానని అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి ఒప్పుకొంటున్నాను. .... నేను దేవుని తరపున కాదు, నా ప్రకటనలన్నియు అబద్ధమని అదే సభలో అంగీకరింతును. కాని నా అల్లాహ్ ఎన్నడు ఇలా చేయడు, ఎన్నడు నన్ను వృధా చేయడని నేను చూచుచున్నాను."

(రిసాలా ఆస్మాని ఫైస్ల - రూహాని ఖజాయిన్ సంపుటి 4 పుట 330)

## హమామతుల్ బుష్రా [2]

وإن إمامی سيد الرسل أحمدُ    رضيناه متبوعا وربّی ينظُرُ
ووالله إنی قد تبِعتُ محمّدًا    وفی كل آن مِن سناه أُنوَّرُ

నా గురువు అహ్మద్ సల్లం ప్రవక్తలందరికి నాయకుడు. నేను వారి విధేయతపై సంతృప్తిగా యున్నట్లు నా అల్లాహ్ చూచుచున్నాడు.

(1) ఆకాశ తీర్పు. (2) శుభవార్తలు మోసుకొచ్చు పావురము.

అల్లాహ్ తఆలా ప్రమాణముగా నేను ముహమ్మద్ సల్లం విధేయుడను.
ప్రతి క్షణం వారితో కాంతిని పొందుచున్నాను.
(హమామతుల్ బుష్రా - రూహాని ఖజాయిన్ సంపుటి 7 పుట 331,332)

## సుర్మ చశమ్ ఆరియా (1)

"మేము సత్యా సత్యము పలుకుచున్నాము, అధిక విషయములలో సమయమును వృధా చేయలేము. పవిత్ర ఖుర్‌ఆన్ పది కమ్మలతో ప్రపంచ సూర్యుని వలె ప్రత్యక్షమగు, వెలువడే దైవ ఏకత్వ విజ్ఞానములను వేదములోని వెయ్యి కమ్మలతో తీసి చూపించినను వేదములో దైవ ఏకత్వము యున్నదని మేము నమ్మగలము. తోచిన వారు సామర్థ్యమును బట్టి నిబంధన కొరకు మాతో నిర్ణయించుకోవచ్చును. మేము ప్రమాణము చేసి చెప్పుచున్నాము, ఏకేశ్వరుడైన అల్లాహ్ ప్రమాణము చేసి చెప్పుచున్నాము నిర్ణీత నిబంధన మేరకు ఏ విధముగా కోరినను హాజరగుటకు సిద్ధముగా యున్నాము. కాని సభికులు మంచిగా గుర్తుంచుకోగలరు. ఓ ఆర్యా యువకులారా! క్రొత్త బంధీలారా! మీరు కూడ గుర్తుంచుకోగలరు. వేదములో దైవ ఏకత్వము ఏమాత్రం లేదు. అది పదే పదే అన్యారాధన బోధనతో నిండియున్నది. దానినెవరు నిర్దోషిగా చేయలేరు. దాని ముసుగులన్ని తొలగిపోయే కాలము రాబోవుచున్నది. ఏ దేవుని న్యాయస్థానము నుండి ఎట్టి పరిస్థితిలోను తప్పించుకోలేని దేవునితో భయడగలరు."

(సుర్మ చశమ్ ఆరియా - రూహాని ఖజాయిన్ సంపుటి 2 పుట 216)

"దైవ ప్రశంసల తరువాత ఏకేశ్వరుడైన, స్వయంభువుడైన అల్లాహ్ దాసుడను, కీ॥ శే॥ మిర్జా గులాం ముర్తజా గారి కుమారుడను (బరాహీనె అహ్మదియ్య రచయితను) గొప్ప వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా ప్రమాణముతో చెప్పుచున్నాను. నేను నా జీవితములోని అధిక భాగము

(1) సుర్మ అనగా కాటుక. ఇది మానవ చూపుడు శక్తిని పెంచునని నమ్ముతారు. డ్రాయింగ్ మాస్టర్ మురళీధర్ ఆర్యా సమాజ్‌తో హుష్యార్‌పూర్ నగరములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్రాతపూర్వకముగా చర్చించిన వివరములను ఇందులో పొందుపరచనైనది.

ధర్మ పరిశోధనలో వినియోగించి తెలుసుకున్నదేమనగా ప్రపంచములో నిజమైన, దైవ ధర్మము ఇస్లామే, హజ్రత్ సయ్యద్నా, వ మౌలానా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తఆలా ప్రవక్త, సర్వోన్నత సందేశహరులు. సర్వ సత్యములు, నిజములతో కూడిన పవిత్ర ఖుర్ఆన్ గొప్ప వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా శాసనము, వాక్కు. ఈ పవిత్ర శాసనములో తెలుపబడినట్లు అల్లాహ్ తఆలా తన స్వయంభువు, ప్రాచీన ఉనికి, సర్వాధికారి, తన ఇతర లక్షణములలో సాటిలేని వాడు. సర్వ సృష్టికి సృష్టి కర్త, అన్ని ఆత్మల, శరీరములను పుట్టించువాడు, సత్యుడు, విశ్వసనీయుడు, విశ్వాసులకు సదా మోక్షము కలిగించును. అతడు అడగనిదే ఇచ్చువాడు, నిజమైన కష్టమును వృధా చేయనివాడు, క్షమాపణను అంగీకరించును, పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించబడిన దైవ ఇతర లక్షణములు, ఇతర బోధనలు అన్నియు సరియైనవి, సత్యమైనవి. నేను హృదయపూర్వక నమ్మకముతో ఈ విషయములన్నిటిని సత్యమని భావింతును, హృదయపూర్వకముగా వాటిని విశ్వసింతును."

(సుర్మ చశమ్ ఆరియా – రూహాని ఖజాయిన్ సంపుటి 2 పుట 302,303)

## చశ్మ మసీహీ [1]

"ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో ఆ ఉనికి ప్రమాణము చేసి చెప్పుచున్నాను నేను పవిత్రుడైన నా అల్లాహ్ తఆలా సువార్త వాణి, సంభాషణతో సత్కరించబడినాను. సుమారు ప్రతి రోజు సత్కరించబడుదును. నీవు నన్నెందుకు వదిలి పెట్టినావని ఏ దేవునితో యుసూ మసీహ్ అన్నాడో, నన్ను అతడు వీడలేదని నేను చూచుచున్నాను."

(చశ్మ మసీహీ – రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 353)

## నసీమె దావత్

"ఓ శ్రీయుతలారా! దేవుడు అధీష్టించిన అర్ష్ (సింహాసనము) ఒక వస్తువు లేదా పుట్టించబడినదని ముస్లిముల విశ్వాసము కాదు. మీరు మొత్తం పవిత్ర ఖుర్ఆన్ చదివినను సింహాసనము కూడ ఒక పరిమితమైన లేదా పుట్టించబడిన వస్తువని పొందనే పొందలేరు. ఉనికి గల ప్రతి

వస్తువును పుట్టించువాడను నేనే అని అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో పదే పదే చెప్పెను. భూమి, ఆకాశము, ఆత్మలు వాటి పూర్తి శక్తుల సృష్టికర్తను నేను. నేను స్వయంభువుడను, ప్రతి వస్తువు నా వల్లనే జీవించుచున్నది. ఉనికి గల రవ్వంత ప్రతి వస్తువు నా సృష్టియే. కాని నేను పుట్టించిన అర్ష్ కూడ ఒక శారీరక వస్తువని ఎక్కడ చెప్పలేదు. అర్ష్ ఒక శారీరక లేదా పుట్టించబడిన వస్తువని పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించబడినట్లు ఎవరైనా ఆర్యా తీసి చూపినచో అతడు ఖాదియాన్ నుండి బయలు దేరక ముందే నేను అతనికి వెయ్యి రూపాయలు బహుమానముగా ఇచ్చెదను. దేవుని అసత్య ప్రమాణము చేయుట శాపగ్రస్తుని పని. నేను ఆ దేవుని ప్రమాణముతో చెప్పుచున్నాను పవిత్ర ఖుర్ఆన్ ఆ సూక్తిని చూపగానే వెయ్యి రూపాయలు అప్పగించెదను. లేనిచో దేవునిపై అబద్ధము చెప్పుచున్న వ్యక్తి స్వయముగా శాపగ్రస్తుడగునని నేను సవినయంగా తెలుపుచున్నాను.”

(నసీమె దావత్ – రూహాని ఖజాయిన్ సంపుటి 19 పుట 453,454)

## నుజూలుల్ మసీహ్

“ప్రతి వస్తువునకు దేవుడు యజమాని. కనుక ఒక పుస్తకములోని మంచి వాక్యము లేదా మంచి పద్యము లేదా ఒకరి కవిత్వమును సువార్తవాణిగా నా హృదయమునకు తెలుపుటకు కూడ అధికారము గలవాడు. ఇది అరబి భాష గురించి గల ఉపన్యాసము. ఇంతకు మించి విచిత్రకరమైన విషయమేమనగా భాషలు ఉదాహరణకు ఆంగ్లము లేదా సంస్కృతము లేదా ఇబ్రానీ మొ॥ భాషలలో కూడ కొన్ని దైవవాణీలు నాకందినవి. వాటి కొన్ని ఉదాహరణలను బరాహీనె అహ్మదియ్యలో కూడ వ్రాసినాను. ఏ దేవుని చేతిలో నా ప్రాణమున్నదో అతని ప్రమాణముగా చెప్పుచున్నాను అల్లాహ్ తఆలా పద్ధతి నాతో ఇలాగే గలదు. నాకు ప్రసాధించబడిన సంకేతములలో ఇదొక సంకేతము.”

(నుజూలుల్ మసీహ్ – రూహాని ఖజాయిన్ సంపుటి 18 పుట 435)

నేను గతములో ఈ వివరణాత్మకంగా ఈ క్రింది అంగీకారమును ప్రమాణముతో నా పుస్తకములలో ప్రజలకు తెలిపినాను. ఇప్పుడు నా

ప్రాణము ఎవరి చేతిలో యున్నదో ఆ అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి నేను చెప్పుచున్నాను సహీ బుఖారి, ముస్లిం, ఇతర సరియైన హదీసు గ్రంధములలో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన మసీహ్ మౌవూద్‌ను నేనే. وَكَفٰى بِاللّٰهِ شَهِيْدًا''

(రచయిత మిర్జా గులాం అహ్మద్ 17 ఆగస్టు 1899)

(సేకరణ: అఖాయిద్ వ తాలీమాత్ పుట 137 ముద్రణ నజారత్ దావత్ వ తబ్లీఘ్ ఖాదియాన్ 1955)

"నన్ను పంపిన ఉనికి ప్రమాణముతో నేను చెప్పుచున్నాను, అతనిపై అసత్యము పలుకుట శాపగ్రస్తుల కార్యము. అతడే నన్ను మసీహ్ మౌవూద్‌గా చేసి పంపెను. నేను పవిత్ర ఖుర్‌ఆన్‌ను నమ్మినట్లే ఏ మాత్రం తేడా లేకుండా నాకందిన అల్లాహ్ తఆలా ఈ స్పష్టమైన సువార్తవాణిని కూడ నమ్ముతాను. దాని సత్యము వరుస సంకేతములతో నాపై స్పష్టమైనది. నేను బైతుల్లాహ్ (ఖానా కాబా)లో నిలబడి ఇట్లు ప్రమాణము చేయగలను. హజ్రత్ మూసా (అ), హజ్రత్ ఈసా (అ), హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై తన వాక్యమును అవతరింపజేసిన అల్లాహ్ తఆలా వాక్యమే అది."

(ఏక్ ఘలతీ కా ఇజాలా-రూహాని ఖజాయిన్ సంపుటి 18 పుట 210)

## కరామాతుస్సాదిఖీన్ (1)

"నేను అవిశ్వాసిని కాదని, لَا اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ *(2)* నా విశ్వాసమని నేను వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి చెప్పుచున్నాను. وَلٰكِنْ رَّسُوْلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ *(3)* పైనా, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గూర్చి నాకు విశ్వాసము గలదు. నేను నా ప్రకటన సరియైనదేనని అల్లాహ్ తఆలా పవిత్ర నామములు ఎన్ని యున్నాయో, పవిత్ర ఖుర్‌ఆన్ పదములు,

(1) సత్యవంతుల మహిమలు. (2) అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవము లేదు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ప్రవక్త.
(3) కాని అతడు అల్లాహ్ ప్రవక్త. సందేశహరులందరిని ధృవపరచు నట్టివారు. (అల్ అహ్‌జాబ్:17)

అల్లాహ్ తఆలా దృష్టిలో ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వ సల్లం విశిష్టతలకు సమానంగా ప్రమాణములు చేయగలను. అల్లాహ్, ప్రవక్తకు విరుద్ధముగా ఎలాంటి విశ్వాసము కలిగి లేను. ఇలా ఎవరైనా భావించినచో అది అతని అపోహ అగును. ఇప్పటికి ఎవరైనా నన్ను అవిశ్వాసిగా భావించుచు, పశ్చాత్తాపమునకు గురి కానిచో మరణించిన తరువాత అతడు తప్పక ప్రశ్నించబడునని గుర్తుంచుకోవలెను. ఈ కాలపు విశ్వాసములన్నిటిని ఒక వైపు వుంచి రెండవ వైపు నా విశ్వాసమును వుంచి జోకినచో నా విశ్వాసమే తూకంలో భారమగునని నేను వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా ప్రమాణముతో చెప్పుచున్నాను."

(కరామాతుస్సాదిఖీన్ – రూహానీ ఖజాయిన్ సంపుటి 7 పుట 67)

## తిర్యాఖుల్ ఖులూబ్ (1)

"నన్ను పంపిన ఉనికి ప్రమాణముతో నేను తెలుపునదేమనగా ఎవరైనా కఠిన హృదయుడైన క్రైస్తవుడు లేదా హిందువు లేదా ఆర్యా పగలు వలె ప్రకాశించుచున్న నా ఈ సంకేతములను నిరాకరించినా ముస్లిం అగుటకు ఏదేని సంకేతము పొందగోరినచో దీని గురించి దురుద్దేశముతో కూడిన అవివేక వాదం చేయక సాదా పద్ధతిలో మానవ శక్తికి అతీతమైన ఏదేని సంకేతము చూసినచో ముస్లిం అగుదునని ఏదేని ఒక పత్రికలో ముద్రించినచో ఒక్క సంవత్సరము పూర్తి కాకముందే అతడు సంకేతము చూడునని నేను నమ్ముచున్నాను. ఎందుకనగా విధేయతార్హులైన నా ప్రవక్త జీవితము నుండి నేను కాంతిని పొందుచున్నాను. దీనిని ఎదురించగల వారెవరు లేరు."

(తిర్యాఖుల్ ఖులూబ్ – రూహానీ ఖజాయిన్ సంపుటి 15 పుట 140)

"ప్రపంచములో రెండు జీవితములు మాత్రమే ప్రశంసించదగ్గవి. ఒకటి స్వయముగా ప్రపూర్ణ జీవనుడు, స్వయంభువు, సర్వ స్థితి కారణుడైన లబ్ధికి చెలిమ అయిన దేవుని జీవితము. రెండవ జీవితము లాభమును చేకూర్చ గల దైవ స్వరూపమైన జీవితము. ఆ జీవితము కేవలం మా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవితమని మేము చూపెదము. అందుకు

(1) రోగములను నివారించు ఔషధము. (మానవుని ఆధ్యాత్మిక వ్యాధులను దూరము చేయుటకు కారణము.

మీరు రాగలరు. ప్రయోజనము కలిగించలేని జీవితము గలవారు జీవితులు కాదు మృతులు. ఎవరి నామముతో అసత్య ప్రమాణము చేయుట అతి నీచమైన పనో ఆ దేవుని ప్రమాణముతో చెప్పుచున్నాను. నా గురువు విధేయతార్హులైన సయ్యద్నా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక శాశ్వత జీవితము, సంపూర్ణ వైభవమునకు దేవుడు ఇచ్చిన సాక్ష్యమేమనగా అతని అనుసరణ, అతని ప్రేమ వలన ఆకాశ సంకేతములు నాపై అవతరించుచుండగా హృదయము నమ్మకపు కాంతితో నిండుచుండగా పొందితిని. ఎంతటి పరోక్ష సంకేతములిచ్చినాడనగా ఆయా స్పష్టమైన కాంతుల ద్వారా నేను నా దేవున్ని చూసినాను."

(తిర్యాఖుల్ ఖులూబ్ - రూహానీ ఖజాయిన్ సంపుటి 15 పుట 140)

## తుహ్ఫ గోల్డవియా

"ఎవరి హస్తములో నా ప్రాణమున్నదో ఆ దేవుని సాక్ష్యముగా చెప్పుచున్నాను. అతడే నా సత్యమునకు ఆకాశమున ఈ సంకేతమును బహిర్గతపరచెను. మౌల్వీలు నా పేరు మోసకారి, అసత్యుడు, అవిశ్వాసి, అతి అవిశ్వాసి అని పెట్టినప్పుడు బహిర్గతపరచెను. నేటికి 20 సం॥ల క్రితం బరాహీనె అహ్మదియ్యలో వాగ్దానము చేయబడినదే ఈ సంకేతము. అదిట్లు గలదు.

قُل عندی شھادۃ من اللہ فھل انتُم مؤمنون
قُل عندی شھادۃ من اللہ فھل انتُم مُّسلمون

అనగా వారికిట్లు చెప్పుము. నా వద్ద ఒక దైవ సాక్ష్యము గలదు. మరల వారికి చెప్పుము నా వద్ద ఒక దైవ సాక్ష్యము గలదు. మీరు దానిని స్వీకరింతురా లేదా ? గుర్తుంచుకొనుము! నన్ను బలపరచుటకు అల్లాహ్ తఆలా తరపున అనేక సాక్ష్యములు గలవు. వంద కంటే ఎక్కువ భవిష్యవాణీలు యున్నవి. అవి పూర్తి అయినవి. వీటికి లక్షలాది సాక్షులు యున్నారు. కాని ఈ దైవవాణిలో ప్రత్యేకించుట కొరకే ప్రస్తావన గలదు. అనగా ఆదమ్ నుండి ఇప్పటి వరకు ఎవరికి ఇవ్వబడని సంకేతము నాకివ్వబడినది. ఇప్పటి వరకు తిరస్కరించబడని, అవిశ్వాసి, అసత్యుడు, పాపిస్టుడు అని ఆందోళన చేయబడిన వ్యక్తి గురించి కాక ఈ సంకేతము

నన్ను బలపరచుటకు అని నేను ఖానా కాబాలో నిలబడి ప్రమాణము చేయగలను. ఇలాగే ఈ సంకేతముతో శతాబ్దము కూడ నిర్ణయించ బడినదని నేను ఖానా కాబాలో నిలబడి ప్రమాణము చేయగలను.”

(తుహ్ఫ గోల్డవియా రూహాని ఖజాయిన్ సంపుటి 17 పుట 143)

## కితాబుల్ బరియ్యహ్ [1]

محمد است امام وچراغ بردو جہاں　　محمد است فروزندۂ زمین وزماں
خدانہ گویمش از ترسِ حق مگر بخدا　　خدانماست وجودش برائے عالمیاں

అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండు లోకముల ఇమామ్, దీపము. భూమ్యాకాశములను కాంతివంతము చేయువారు. నేను అల్లాహ్ తఆలా భయము వలన వారిని దేవుడని అనను. కాని దైవ ప్రమాణముగా! వారి ఉనికి ప్రపంచ వాసుల కొరకు దైవ స్వరూపము.”

(కితాబుల్ బరియ్యహ్ - రూహాని ఖజాయిన్ సంపుటి 13 పుట 157)

## అల్‌హకమ్ 31 మే 1902 [2]

“నేను ప్రమాణపూర్వకముగా చెప్పగలను. సర్వ ప్రశంసలు, ఆసనాలు, ప్రశంసనీయ లక్షణములన్నిటిని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో జోడించాలని నా హృదయములో నిజమైన, స్వచ్ఛమైన ఉద్రేకము గలదు. నా సంతోషమంతయు ఇందులోనే గలదు. అల్లాహ్ తఆలా ఏకత్వము, రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవమును ప్రపంచములో స్థిరపరచుటయే నా అవతరణ అసలు ఉద్దేశము. అల్లాహ్ తఆలా నా గురించి ప్రస్తావించిన ప్రశంసనీయ వాక్యములు, గౌరవనీయ విషయములన్నియు వాస్తవానికి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకే చెందును. ఎందుకనగా నేను వారి బానిసను. వారి ప్రవక్తృత్వ దీపముతో కాంతిని పొందువాడను. మా స్వంతముగా ఏమియును లేదు. ఈ కారణము వల్లనే నా గట్టి విశ్వాసమేమనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి

(1) నిర్దోషిత్వమును ప్రకటించు పుస్తకము.
(2) ఇది జమాఅత్ వార్తాపత్రిక

వసల్లం తరువాత ఎవరైనా నేను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంబంధము లేకుండా స్వతంత్ర్యముగా అవతరించబడినానని, అల్లాహ్ తఆలాతో సంబంధము కలిగియున్నానని ప్రకటించిన వ్యక్తి ధర్మభ్రష్టుడు, దౌర్భాగ్యుడని నా విశ్వాసము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణ తప్ప ఎవరు అల్లాహ్ తఆలాను పొందు ద్వారము నుండి రాలేరని అల్లాహ్ తఆలా శాశ్వత ముద్ర వేసెను.”

(అల్ హకమ్ 31 మే 1902)

## అహ్మదియ్య పాకెట్ బుక్ (సంపుటి 1)

(రచన: ఖాజీ ముహమ్మద్ నజీర్ ఫాజిల్)

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో యూదులనుద్దేశించి ఇట్లనెను.

قُلْ يَا أَيُّهَا الَّذِينَ هَادُوا إِنْ زَعَمْتُمْ أَنَّكُمْ أَوْلِيَاءُ لِلّٰهِ مِنْ دُونِ النَّاسِ فَتَمَنَّوُا الْمَوْتَ إِنْ كُنْتُمْ صَادِقِينَ

(అల్ జుమా: 7) అనగా నీవిట్లనుము. ఓ యూదులారా! అందరు తప్ప మీరొకరే అల్లాహ్ ఆప్తులని మీరు అనుమానించినచో, మీరు సత్యవంతులే అయినచో మరణమును కాంక్షించుము.

ఈ సూక్తితో స్పష్టమగుచున్నదేమనగా మరణమును కోరు వ్యక్తి ఈ కోరిక తరువాత త్వరగా మరణించకపోయినచో ఈ విషయము అతని సత్యమునకు సాక్ష్యమగును. ఎవరైనా అపోహతో తనను తాను దేవుని ప్రసన్నుడిగా భావించి, మరణమును కోరినచో అతని మరణము ఒక సంకేతమగును. ఉదా॥ అబూజహల్ బదర్ యుద్ధములో ఓ దేవుడా! మా ఇద్దరిలో ఎవరు అసత్యులో అతనికి ఇదే చోట మరణమివ్వుమని ప్రార్థన చేసెను. కనుక అతడు బదర్ యుద్ధములో మరణించెను. అతని మరణము ఇస్లాం సత్యమునకు ఒక సంకేతమయ్యెను.

హజ్రత్ మసీహ్ మవూద్ అలైహిస్సలంను అసత్యుడని భావించి వారి కొరకు శాపము కోరి, వారు సత్యులైనచో స్వయముగా తమ మరణమును కోరిన వారందరు నాశనమైరి. తాను అల్లాహ్ తఆలా తరపుననే అని ప్రజలకు నమ్మకము కలిగించుటకు అల్లాహ్ తఆలా ఆస్థానములో ఇట్లు ప్రార్థన చేసిరి.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

نحمدہ و نصلی علی رسولہ الکریم

رَبَّنَا افۡتَحۡ بَیۡنَنَا وَبَیۡنَ قَوۡمِنَا بِالۡحَقِّ وَأَنۡتَ خَیۡرُ الۡفَاتِحِیۡنَ

اے قدیر و خالق ارض وسما — اے رحیم و مہربان و رہنما
اے کہ میداری تو بر دلہا نظر — اے کہ از تو نیست چیزے مستتر
گر توے بینی مرا پُر فسق و شر — گر تو دید استی کہ ہستم بدگہر
پارہ پارہ کن منِ بدکار را — شاد کن، ایں زمرۂ اغیار را
بر دل شاں ابرِ رحمت ہابار — ہر مرادِ شاں بفضلِ خود برآر
آتش افشاں بر در و دیوارِ من — دشمنم باش و تبہ کن کارِ من
ور مرا از بندگانت یافتی — قبلۂ من آستانت یافتی
در دل مَن آں محبت دیدۂ — کز جہاں آں راز را پوشیدۂ
بامن از روئے محبت کارکن — اند کے افشاء آں اسرار کن

(హఖీఖతుల్ మహ్దీ - రూహాని ఖజాయిన్ సంపుటి 14 పుట 434)

అనగా: ఓ సర్వశక్తిమంతుడా! భూమ్యాకాశములను పుట్టించువాడా! ఓ దయామయుడా! పరమకారుణ్యమూర్తి! మార్గదర్శకుడా! హృదయములను గమనించువాడా! ఏ వస్తువు దాగి లేని ఉనికి! అవిధేయత, దుష్టత్వముతో నిండినట్లు నన్ను నీవు చూసినచో, నేను దుష్టుడనని నీవు నన్ను చూసినచో నా లాంటి దుష్కార్యున్ని ముక్కలు ముక్కలు చేయుము. నా వ్యతిరేకుల వర్గమును ఆనందపర్చుము. వారి హృదయములపై తన కరుణామయ మేఘములను కురిపించుము. తన అనుగ్రహముతో వారి ప్రతి కోరికను తీర్చుము. నా గృహము, గోడలపై అగ్నిని కురిపించుము. నాకు శత్రువుగా మారి నా వ్యాపారమును సర్వనాశనము చేయుము. కాని నీవు నన్ను తన విధేయుడిగా పొందినచో, నీవు ప్రపంచానికి తెలియకుండా యుంచిన ప్రేమను నా హృదయములో చూచినచో నాతో ప్రేమపూర్వకముగా వ్యవహరించుము. ఆయా రహస్యములను కొద్దిగా బహిర్గతపర్చుము.

ఈ ప్రార్థన తరువాత వారి చేత అనేక సంకేతములు వెలువడినవి. అల్లాహ్ తఆలా ప్రపచంములో వారికి ఖ్యాతిని అందించెను. వారి వినాశనము బదులు అన్ని రంగాలలో వారికి ప్రగతి ప్రసాదించి, తన సహాయము, ప్రేమకు సాక్ష్యమిచ్చెను. గ్రహించువారికి ఇందులో గొప్ప సంకేతము గలదు." (సేకరణ: అహ్మదియ్యా పాకెట్ బుక్ మొదటి భాగము. పుట 210-212 రచన ఖాజీ ముహమ్మద్ నజీర్ గారు ఫాజిల్ ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా జూన్ 2012)

# గొప్ప భవిష్యవాణి

# ఇస్లాం ఉజ్వల భవిష్యత్తు

# తుది, సంపూర్ణ విజయ దినము

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా నాకు పదే పదే ఇట్లు వార్తనందించెను. అతడు నాకు చాలా వైభవము ప్రసాదించును. నా ప్రేమను హృదయములలో స్థిరపరచును. నా సంస్థను భూమి అంచుల వరకు వ్యాపింపజేయును. అన్ని వర్గములపై నా వర్గమునకు విజయమునందించును. నా వర్గ ప్రజలు విద్య, విజ్ఞానములో ఎంతగా విశిష్టత పొందుదురనగా తమ సత్య కాంతి, తమ నిదర్శనములు, సంకేతముల ద్వారా అందరి నోరు మూయింతురు. ప్రతి జాతి ఈ చెలిమ నుండి నీరు త్రాగును. ఈ సంస్థ వేగముగా వృద్ధి సాధించును. తుదకు ప్రపంచమంతటా వ్యాపించును. అనేక ఆటంకములు ఎదురగును, ఆపదలు సంభవించును. కాని అల్లాహ్ తఆలా అన్నిటిని మధ్యలో నుండి తొలగించి, తన వాగ్దానమును పూర్తి చేయును. దేవుడు నన్నుద్దేశించి ఇట్లనెను. నేను నీకు శుభముపై శుభమునందింతును. తుదకు రాజులు నీ వస్త్రముల నుండి శుభమును అన్వేషింతురు.

ఓ వింటున్న ప్రజలారా! ఈ విషయములను గుర్తుంచుకొనుము. ఈ భవిష్యవాణీలను తమ పెట్టెలలో భద్రముగా దాచుకొనుము. ఇది దేవుని వాక్యము ఒక రోజు తప్పక పూర్తగును."

(తజల్లియాతె ఇలాహియ్యా-రూహానీ ఖజాయిన్ సంపుటి 20 పుట 409)

మరల వారిట్లనిరి.

“ఓ సర్వ జనులారా! వినుము. భూమ్యాకాశముల సృష్టికర్త ఈ జమాఅత్‌ను సమస్త దేశములలో వ్యాపింపజేయును. నిదర్శనము, సాక్ష్యము పరంగా అందరిపై వారికి విజయము నొసంగును. సగౌరవముగా గుర్తించబడు ధర్మము ప్రపంచములో ఇదొక్కటే అగు రోజులు వచ్చుచున్నవి. వాస్తవానికి సమీపములోనే యున్నవి. అల్లాహ్ తఆలా ఈ ధర్మము, సంస్థలో ఎంతో గొప్ప మహిమాన్వితమైన శుభము కలిగించును. దీనిని అంతమొందించు ఉద్దేశము గల ప్రతి ఒక్కరిని విఫలము చేయును. ఈ విజయము శాశ్వతముగా అనగా ప్రళయ దినము సంభవించే వరకుండును. నేటి నుండి మూడవ శతాబ్దము పూర్తి కాక ముందే ఈసా కొరకు నిరీక్షించుచున్న వారు ముస్లిములైనను, క్రైస్తవులైనను తీవ్ర నిరాశకు గురై అపోహ కలిగి ఈ అసత్య విశ్వాసమును వీడుదురు. అప్పుడు ప్రపంచములో ఒకటే ధర్మముండును, ఒకరే నాయకులుందురు. నేను విత్తనము నాటడానికి వచ్చినాను, నా చేతితో ఆ విత్తనము నాటబడెను. ఇక ముందు అది పెరుగును, వ్యాపించును, దీనిని అడ్డుకునే వారెవరుండరు.”

(తజ్కిరుష్షహాదతైన్ - రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 66,67)

## సత్య ప్రకటన పట్ల అపార నమ్మకము

“నాకు పోటీగా ప్రపంచ జాతులన్నియు ఏకమైనను ఎవరికి దేవుడు పరోక్ష వార్తలు అందించుచున్నాడు, ఎవరి ప్రార్థనలను ఆమోదించు చున్నాడు, ఎవరికి సహకరించుచున్నాడు, ఎవరి కొరకు గొప్ప గొప్ప సంకేతములు చూపుచున్నాడని పోటీ జరిగినచో నేను అల్లాహ్ తఆలా ప్రమాణముతో చెప్పుచున్నాను నేను విజయము పొందుదును. ఈ పరీక్షలో నాకు పోటీగా వచ్చుటకు ఎవరైనా యున్నారా ? !! ఇస్లాం ధర్మము నిజమైనదని శత్రువు తెలుసుకొనుటకు మాత్రమే వేలాది సంకేతములు నాకు ప్రసాదించెను. నా పట్ల గౌరవమును నేను ఆశించడం లేదు. ఎవరి గౌరవము కొరకు నేను పంపబడినానో అతని గౌరవము కోరుచున్నాను.”

(హఖీఖతుల్ వహీ - రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 181)

# బహిరంగ ఛ్యాలెంజ్

"అతని ముఖము ప్రమాణముగా నేనిప్పటికి అతన్ని చూచుచున్నాను. ప్రపంచము నన్ను గుర్తించదు. కాని నన్ను పంపినవానికి నేను తెలుసు. నా వినాశనమును కోరుట వారి దురదృష్టము మాత్రమే. నిజమైన యజమాని తన స్వహస్తాలతో నాటిన వృక్షమును నేను. నన్ను నరికి వేయదలచిన వ్యక్తి ఖారూన్, యహూద ఇస్‌క్ర్యూతి, అబూజహల్ భాగములలో కొంత పొంద గోరినవాడగుట తప్ప మరేమియును లేదు. ఎవరైనా రణరంగములో వచ్చి ప్రవక్తృత్వ విధానములో నాతో తీర్మాణము కోరవలెనని నేను ప్రతి రోజు వెయ్యి కన్నులతో ఎదురుచూస్తున్నాను. అల్లాహ్ ఎవరి వెంట యున్నాడో అప్పుడు చూడవలెను. కాని రణరంగములో దిగుట ఒక నపుంసకుని పని కాదు. వాస్తవముగా అవిశ్వాస సైన్య సైనికుడిగా మా దేశము పంజాబ్‌లో యున్న గులాం దస్తగీర్ ఇందుకు పనికొచ్చెను. ఇప్పుడిక ఈ ప్రజలలో అతని వలె కూడ ఎవరైనా వెలువడుట కష్టమే కాదు అసాధ్యమే. ఓ ప్రజలారా! నిజముగా గ్రహించుము. తుది సమయము వరకు నాతో విశ్వసనీయముగా యుండు హస్తము నా వెంట యున్నది. ఇక మీ పురుషులు, మీ స్త్రీలు మీ యువకులు, మీ వృద్ధులు, మీ చిన్నారులు, మీ పెద్దలందరు కలిసి నన్ను నాశనము చేయుటకు ప్రార్థన చేసినను సాష్టాంగములు చేయుచు ముక్కులు అరిగి పోయినను, చేతులు నిరుపయోగముగా మారినను దేవుడు మీ ప్రార్థనను వినసే వినడు. తన కార్యమును పూర్తి చేయనిదే ఆగడు. మానవులలో ఒక్కరు కూడ నా వెంట యుండనిచో దైవదూతలు నా వెంట యుండును. మీరు సాక్ష్యమును దాచి పెట్టినచో రాళ్లు నా కొరకు సాక్ష్యమిచ్చుటకు వెనుకాడవు. కనుక తమ ప్రాణములపై దౌర్జన్యము చేయకుము. అసత్యుల ముఖములు వేరే యుండును. సత్యవంతుల ముఖములు వేరే. అల్లాహ్ తఆలా తీర్మానించనిదే ఏ విషయమును వదలడు."

(అర్బయీన్ నం.3- రూహాని ఖజాయిన్ సంపుటి 17 పుట 399,400)

✡✡✡✡✡

✡✡✡